# సూర్య చంద్రప్రభ వాహనాలపై శ్రీవారు



**కదిరి, మేజర్ న్యూస్ :** బ్రహ్మోత్సవాలలో భాగంగా ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి మంగళవారం ఉదయం శ్రీవారు సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు కనువిందు చేశారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు నిర్వహిం చిన అనంతరం సూర్యప్రభ వాహనంపై శ్రీవారు ఆశీనులై భక్తులకు దర్శనమి చ్చారు. అలాగే రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వ హించి యాగ శాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంట పోచవానికి శ్రీవారిని అర్చకులు తరలించారు. ఆచార్య రుత్వికులు మంత్రోచ్చా రణలతో ఆంధ్రప్రభ వాహనంపై శ్రీవారిని ఊరేగింపు నిర్వహిం చారు. లోకానికి వెలుగులను పంచే సూర్యచంద్రులు సాక్షాత్తు ఉగ్ర నరసిం హుడి బ్రహ్మోత్సవాలలో వాహనాలుగా మారడం విశేషం. సూర్యచంద్రుల ఉత్సవ కార్యక్రమానికి పట్టణానికి చెందిన దివంగత అంబే ఆదిమూర్తి ,కుమారులు అంబే శ్రీరామ్ మూర్తి ,ఆయన సోదరులు అంబే రామచంద్రులు ఉభయ దారులుగా వ్యవహరించారు. సూర్యచంద్ర వాహనా లలో దర్శనమిచ్చిన స్వామివారి

మిగతా 2లో

17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 27 మార్చి 2024 | పేజీలు 10




రైతులకు ఇచ్చిన ఉచిత మోటర్లకు ర్రూ.లక్షల్లో బిల్లులు

## మేఘుకు ముసుగేసి.. రెచ్చిపోతున్న
# ఇంటి దొంగలు

- 2002 మోటార్లు 2024లో కమర్షియల్‌గా వినియోగంలోకి...
- ఓ ఉన్నత ఇంజనీర్ పాత్రపై అనుమానం?
- ఈ అవినీతిలో కీలకంగా ఓ డిఈ, ఓ కాంట్రాక్టర్
- వారదులుగా ఓ ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులు
- నిద్రమత్తులో వామ, ప్రతిపక్ష పార్టీలు
- కొరవడిన నిఘా నేత్రాలు చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు...
- ఇది అనంత నగరపాలకలో మరో నయా దందా

భయం.. భక్తి... వారి ఇంటావంటా లేవు. అవినీతి, అక్రమ సంపాదన, బరితెగింపుతో వారిపైన ఎంతటి నిజాయితీ అధికారులున్న మేమింతే అన్నట్లు నగరపాలకలో కొందరు ఇంజనీర్లు, వారి కింద పనిచేసే కొందరు తాత్కాలిక ఉద్యోగులు అవినీతికే నిలువుటద్దం అన్నట్లుగా తయారవుతున్నారు. మొన్నటికి మొన్న అనంత నగరపాలకలో మేఘ మిస్ గైడ్ అంటూ మేజర్ న్యూస్ ప్రముఖంగా ఒక కథనాన్ని ప్రచురించింది. నగరపాలకలో ఐఏఎస్ కమిషనర్ ను ఏ విధంగా వీరు తప్పుదోవ పట్టిస్తున్నారు అన్నట్లుగా పక్క ఆధారాలతో ఓ ఇద్దరు డిఈ స్థాయిలోని ఇంజనీర్లకు సంబంధించిన బది"లీలలను కళ్ళకు కట్టినట్లుగా వివరించాం.

n అనంతపురం నగరపాలక, మేజర్ న్యూస్ -

02



## ప్రజాగళం సత్తా చూపండి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో జరగనున్న ప్రజాగళం సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఈ నెల 28న ఉదయం 10గంటలకు జరగనున్న ఈ సభకు టిడిపి అధినేత చంద్రబాబు రానున్నారు. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ముఖ్యులు పరిశీలించారు. చంద్రబాబు నిర్వహించనున్న రోడ్ షో,

మిగతా 02

- రాప్తాడు నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి రండి
- చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- రాప్తాడు ప్రజాగళం సభను విజయవంతం చేయండి
- పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు
- ఈనెల 28న రాప్తాడుకు రానున్న చంద్రబాబు
- ఉదయం బస్టాండ్ సర్కిల్లో రోడ్ షో... పబ్లిక్ మీటింగ్
- ఏర్పాట్లను పరిశీలించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్



## ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలి..

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలను నిర్వహించే క్రమం లో ఎన్నిక నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన అన్ని టీంలు రెవెన్యూ పోలీస్ తదితర శాఖల సమన్వయంతో సంబంధిత నోడల్ అధికారులు పనిచేసి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు నియోజకవర్గ ఎన్నికల అధికారులతో మరియు సెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ కొండ య్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 27 మంది అధికారులను వివిధ టీంలలో నోడల్ అధికారులుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పన

మిగతా 03

## సివిల్ సప్లైలో కాసుల కక్కుర్తి..



# ఏమప్పా.. మళ్లీ రిపీటేనా!?

**అనంతపురం కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజలతో ముడిపడి ఉన్న పౌరసరఫరా విభాగానికి సంబంధించి అవినీతి జరుగుతోందంటూ మేజర్ న్యూస్ నేటి దినపత్రిక సూర్య ఆగస్టు 25 2023న నేలమయ్యి ఏందయ్యా అంటూ ఓ కథనాన్ని ప్రచురించాం. అయితే అప్పటికప్పుడు స్పందించినట్లే ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్న అక్కడి కొందరు అధికారులు మాత్రం ఇసుమంతైనా మార్పు లేకపోవడం కడు శోచనీయం. ఈ విభాగంలో పనిచేస్తున్న ఓ రెడ్డి అధికారి పాతికేళ్లుగా ఒకే చోట ఆ విభాగంలో పాతుకుపోయి చేయకూడని పనులు




- పాతికేళ్లుగా ఒకేచోట పాతుకుపోయి పౌరసరఫరా విభాగంలో అవినీతి
- సిలిండర్ డోర్ డెలివరీ టెండర్ పిలవకుండా చేతివాటం
- ఓ తాజా మాజీ ప్రజా ప్రతినిధి పేరు చెబుతూ వక్ర పనులు
- తానా అంటే తందానా అంటున్న ఉన్నతాధికారులు
- ఆ శాఖలో ఇది ఓ రెడ్డి అధికారి అవినీతి బాగోతం

మిగతా 03



ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కు

## బ్రహ్మరథం పడుతున్న జనం

**తలుపుల, మేజర్ న్యూస్ :** కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ను ఆదరిస్తూ.. జనం బ్రహ్మరథం పడుతు న్నారు. మంగళవారం మండల పరిధిలోని వేపమాని పేట గ్రామ పంచాయతీ లో నిర్వహించిన ఎన్ని కల ప్రచారంలో ఆయ నన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవ్వా తాతల ఆశీర్వా దాలు, సామా న్యులు చూపించే అభిమానం చూస్తుంటే సీఎం జగనన్న చేసిన మేలు వారి చిరునవ్వులో కన బడుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో తామంతా చాలా సంతోషంగా ఉన్నామని చెప్పడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఆయన నే మరో సారి సీఎంను చేసు కుంటామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారందరూ ఆశించి నట్లుగానే రెండవసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

మిగతా 03

## క్షతగాత్రుడికి రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు రమేష్ రాయల్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురైన పెయింటర్ షేక్షావలికి ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు, రాయలసీమ బలిజ మహా సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ మంగళ వారం రూ పదివేలు ఆర్థిక సహాయం అందజేశారు. షేక్షావలిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. విద్యుత్ షాక్కు గురి కావడంతో పని చేయలేకపోతుండడంతో రంజాన్ మాసంలో ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించినట్లు రమేష్ తెలిపారు. కార్యక్రమంలో రమేష్ యువసేన నాయకులు బోయ రవి, సుధాకర్ రుషి వినోద్ మణికంత దినేష్ లడ్డు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సత్తా చూపండి

మొదటి పేజీ తరువాయి



పబ్లిక్ మీటింగ్ కు సంబంధించిన అంశాల గురించి చర్చించారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పరిటాల సునీత సమావే శమయ్యారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నియోజకవర్గానికి వస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని మండలాల నుంచి జనం వచ్చేలా నాయకులు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈనెల 28వ తేదీన ఉదయం 10గంటలకు చంద్రబాబు రాప్తాడు బస్టాండ్ సర్కిల్లో రోడ్ షో, పబ్లిక్ మీటింగ్ ఉంటుందన్నారు. ఈ సభకు పెద్ద ఎత్తున జనం హాజరవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా.. ప్రజా స్పందన భారీగా ఉందన్నారు. ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. అందుకే ఆయన సభలకు భారీ స్పందన వస్తోందన్నారు. రాప్తాడులో కూడా అన్ని ప్రాంతాల కంటే ఎక్కువగా జనం తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## సూర్య చంద్రప్రభ వాహనాలపై శ్రీవారు

మొదటి పేజీ తరువాయి

దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు కొబ్బ రికాయ లు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వెండి దండి శ్రీనివా సరెడ్డి, కమిటీ సభ్యు లు, ఆలయ ప్రధా నార్చకులు పాల్గొన్నా రు. స్వామివారి ఉత్సవాల సందర్భంగా కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో పటాన్ సిఐ పుల్లయ్య, ఎస్సై లు, పోలీసులు బందో బస్తు చర్యలు చేపట్టా రు.

## అల్ హబీబ్ మసీదులో ఇఫ్తార్ విందు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఖాజా నగర్ లో ఉన్న అల్ హబీబ్ మసీదులో మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముస్లిం మైనార్టీలతో కలిసి ఇఫ్తార్ లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని దువాను ఆచరించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు అన్నం వడ్డించి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వారితో ప్రత్యేకంగా ఆలింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బెగ్, కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, వేముల నదీమ్, నాయకులు మహబూబ్ బాషా, ఏ వన్ రఫీ, ఖాదర్ భాషా, గఫార్ , తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షలకు 76మంది విద్యార్థులు గైర్హాజరు - ఎంఈఓ మల్లారెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని మంగళవారం జరిగిన బైలాజికల్ సైన్స్ పరీక్షలకు 76మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2 శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3 ప్రభుత్వ జూనియర్ కాలేజ్లలో మూడు కేంద్రాలలో 589మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 513 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని 76మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

# 'మేఘ' కు ముసుగేసి... రెచ్చిపోతున్న ఇంటి దొంగలు

మొదటి పేజీ తరువాయి

ఆ ఇద్దరి ఇంజనీర్లలో ఒకరు అత్యంత అవినీతి ఆరోపణలు ఎదుర్కోవడమే కాకుండా పాలకవర్గం చేత చీదరింపులకు గురై గుడ్డి కన్నా మెల్ల నయం అన్నట్లుగా ఇక్కడినుండి తాత్కాలిక బదిలీ మాటున ధర్మవరంలో పాగా వేసి అనంత నగరపాలకలో నేటికీ జీతం తీసుకుంటున్నాడు. నగర పనులు జీతం తీసుకుంటున్నాడు. ఈయన చేసినవి చూస్తే ఇంకా సస్పెండ్ చేయలేదా అని ఎవరికైనా ఆశ్చర్యం కలగవచ్చు. అయితే ఆయన చేసిన ప్రతి అవినీతిలోనూ ఉన్నతంగా అధికార పాలకులు అండదండలు ఉండడంతో ఆయనను రాజమార్గంలో సాగనంపారని తెలిసింది. డంపింగ్ యార్డ్ లో చెత్తను ఎరువుగా మార్చినట్లు రూ, కోట్లలో బిల్లులు, శునకాలకు ఆపరేషన్ చేయకున్నా చేసినట్లు రూ.కోట్లలో బిల్లులు. ఇలాంటివన్నీ చాలదన్నట్లుగా

### మరో అతిపెద్ద మోసం ఇలా వెలుగులోకి వచ్చింది....

2002 ప్రభుత్వ మోటార్లు... 2024లో నగరపాలక లో కమర్షియల్ గా రూ.లక్షల్లో బిల్లులు అవును పాఠకులారా మీరు వింటుంది అక్షర సత్యం. 2002 టిడిపి ప్రభుత్వంలో రైతులు కోసం ఉచితంగా కేటాయించిన రైతు మోటార్లను ప్రస్తుతం నగరపాలక సంస్థలోని పలుచోట్ల కమర్షియల్ గా వాడుకలోకి తెస్తూ రూ.లక్షల్లో బిల్లులు పెట్టుకుంటున్నారని తెలిసింది. ఈ మొత్తం అవినీతికి సూత్ర పాత్రధారిగా నగరపాలక లోని ఓ డిఈ, ఓ కాంట్రాక్టర్, వారిద్దరికీ వారదులుగా ఓ ఇద్దరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వ్యవహరిస్తూ మొత్తం వ్యవహారం నడిపిస్తున్నారని తెలిసింది. వీరందరికీ అదే ఇంజనీరింగ్ విభాగంలోని ఓ ఉన్నత అధికారి తాత్కాలిక ఉద్యోగం మాటును ప్రభుత్వ కొలువులోకి చొరబడి నేడు ఉన్నతంగా రెండు చోట్ల విధులు నిర్వహిస్తూ ఉన్నారని తెలిసింది. ఈయన గత టిడిపి ప్రభుత్వం లోను ఏపీ ఎండీపీ పైప్ లైన్ లో భారీగా గోల్మాల్ చేశారని, ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న వారిని ఎస్ ఈలుగా రానివ్వకుండా అంతా తానే అన్నట్లుగా చక్రం తిప్పుతున్నారని తెలిసింది. ఈయన నమ్మిన బంటులుగా కొందరు ఇంజనీర్లు అక్రమ సంపాదనే లక్ష్యంగా అవినీతి వ్యవహారాలు చేస్తున్నారని కార్యాలయం విశ్వసనీయ వర్గాల సమాచారం. రెండు చోట్ల ఉన్నతంగా ఇంజనీరింగ్ విధులు వెలగబెడుతున్న ఈయన సర్వీస్ రిజిస్టర్ మొత్తం తప్పుల తడకేనని తెలిసింది. ఆస్తులు కూడా లెక్కలేనన్ని కూడా బెట్టారని సమాచారం. ప్రభుత్వం ఏదైనా నగరపాలక లో చక్రం తిప్పుతూ ఈయన పై స్థాయి రాష్ట్ర స్థాయిలో అధికారులను సైతం తన పరం చేసుకున్నాడు అన్న ధీమాలో ఉన్నట్లు తెలిసింది. ఈ మోటార్ల అవినీతి కూడా ఈయనకు తెలిసే జరిగిందని, నేను చూసుకుంటా అన్న ఈ అధికారి హామీ మేరకే వారు ముందుకు వెళ్లినట్లు సమాచారం.

### ఇలా చెప్పుకుంటూ పోతే

నగరపాలక కమిషనర్ ఐఏఎస్ కే మేఘ ముసుగేసి అనంత నగరపాలకలో దోపిడీ పర్వం సాగిస్తున్న ఇంటి దొంగల వ్యవహారం ఒక్కొక్కటి ఇలా వెలుగులోకి వస్తున్న ఏ ఒక్కరిపై చర్యలు లేకపోవడం కడు శోచనీయం...

### నిద్రమత్తులో వామ, ప్రతిపక్షాలు...

అనంత నగరపాలక సంస్థలో అవినీతి కుప్పలు కుప్పలుగా బయటకు వస్తున్న ప్రశ్నించాల్సిన వామ ప్రతిపక్షాలు నిద్ర మత్తుతో మౌనం ప్రదర్శించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### కొరవడిన నిఘా నేత్రాలు టచ్ చేస్తే... వారందరికీ కటకటాలే..

ప్రభుత్వం రైతులకు ఉచితంగా ఇచ్చిన మోటార్లను కమర్షియల్ గా అది కూడా ఒక చోట నిక్షిప్తం చేసి కావలసినప్పుడల్లా కొందరు స్వలాభం కోసం కమర్షియల్ గా మార్చుకోవడం అతి పెద్ద నేరం. ఈ విషయం తెలిసిన నగరపాలక లోని కొందరు ఇంజనీర్లు ఎంత అవినీతి చేసినా ( డిఇ రాంప్రసాద్ లాగానే తమకు కూడా ) ఏమీ కాదు అన్న ధీమాతో మరింత బరితెగించారని తెలిసింది, గత ప్రభుత్వంలో ఇచ్చిన ఈ రైతు మోటార్లను అనంతనగరంలోని హౌసింగ్ బోర్డు పార్కు, అశోక్ నగర్, సుబ్బయ్య వార్డు, ఇలా అనంత నగరపాలకతో పాటు పలు మున్సిపాలిటీలలో విరివిగా వీటిని వినియోగంలోకి తెస్తూ రూ.లక్షల్లో బిల్లులు చేసుకుంటున్నారని తెలిసింది. నిజంగా ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు విధుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆ మోటార్లను, ఇటీవల కాలంలో మోటార్ల మాటునా నగరపాలకలో చేసుకున్న బిల్లులను ఒకసారి పరిశీలిస్తే ఇంటి దొంగలకు కటకటాలే తప్పదని పలువురు నగర ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. ఆపై ఇంజనీరింగ్ అధికారి మొత్తం అవినీతిని, తాడిపత్రిలోని ఆ పాలకుని వద్ద చేతులు కట్టుకొని తాత్కాలిక ఉద్యోగిగా పని చేసినప్పటి నుండి ప్రభుత్వం ఏదైనా ఇక్కడే పాతుకుపోయి ప్రస్తుతం రూ, కోట్లు సంపాదించిన వ్యవహారం మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.

## మృతదేహానికి నివాళులు... వారి కుటుంబానికి అండగా కాలువ



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం బెలొడు గ్రామంలో సాయంత్రం టిడిపి నాయకుడు బొయా మడక ఆంజనేయులు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు వారి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మీకు మేమున్నామంటూ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారికి ఆర్థిక సాయం కింద పదివేలు రుపాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్నన్న కెపిదొడ్డి, నాగరాజు, మండల కన్వీనర్ గిరి మల్లప్ప, దానివేంద్ర, బేలొడు సంజీవ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత

### - ఎస్ఐ వెంకటేషులు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం గాలి మారెమ్మ గుడి గొల్లపల్లి గ్రామం దగ్గర 15 టెట్రా ప్యాకెట్లు మరియు 600రూపాయలు సుగాలి వెంకటేష్ నాయక్ ఆర్.బి వంక రాయదుర్గం మండలం మండలానికి చెందిన వ్యక్తిని కర్ణాటక మద్యం మరియు 600 రూపాయలను సీజ్ చేసి కేసు నమోదు చేయబడినది. క్రైమ్ నెంబర్ 54/24 యు/ఎస్ (ఎ) ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేయబడిందని గుమ్మగట్ట ఎస్సై వెంకటేశులు సమాచారం తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ అక్రమంగా కర్ణాటక నుండి మద్యంను తరలించాలని ప్రయత్నిస్తే ఎవరైనా సరే శిక్షలు తప్పవు అన్నారు.

## టిడిపికి ఓటు వేస్తే.. అభివృద్ధికి ఓటు వేసినట్టే



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** టిడిపికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టు అని రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి అంటూ మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. అనంతరం గుండ్లపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు మల్లికార్జున, మాజీ సర్పంచ్ రమేష్, శివప్ప, నాయకులు దేవప్ప, ఓబులేష్, చిరంజీవి, భాష, శివ, మరియు కార్యకర్తలు ప్రజలు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అధికారంలోకి వచ్చిన తర్వాత, అర్హులైన ప్రతి ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు, ప్రతి నిరుద్యోగ విద్యార్థికి 3000 రూపాయలు, ప్రతి ఇంటింటికి కులాయి వేయించి అన్ని విధాల ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. 50రోజుల్లో జరిగే ఎన్నికలలో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా, కేశవ్ను ఎమ్మెల్యేగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీరాధాస్వామి పాఠశాలలో హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీల రాజు తెలిపారు. చిన్నపిల్లలు జరుపుకున్న హోలీసంబరాలు బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మారుతి, రంగనాయకులు, లక్ష్మణమూర్తి దిలీప్, హనుమంతరాయుడు, హరిత, ఉమాదేవి, వినీల ఉమావతి, మౌనిక, కల్పన, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం పట్టివేత... 13 మంది జూదరులు అరెస్ట్



**కూడేరు, మేజర్ న్యూస్ :** కర్ణాటక నుంచి అక్రమంగా తరలించి కలగళ్ల గ్రామంలో అధిక ధరలకు విక్రయిస్తున్న ధనుంజయ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ శివరాముడు తెలిపారు. ఒక సమాచారంతో దాడులు నిర్వహించగా ప్రజల వద్ద నుండి 30 బేవర్స్ విస్కీ 90 ఎం.ఎల్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు.

**13 మంది జూదరులు అరెస్ట్..** మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామ సమీపాన లింగాలకుంట ప్రాంతంలో పేకాట ఆడుతున్న 13 మందిని సిఐ శివ రాముడు అరెస్ట్ చేశారు. ఆయనకు వచ్చిన పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించగా 13 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 5160 నగదులు సీజ్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

## బ్రహ్మరథం పడుతున్న జనం

మొదటి పేజీ తరువాయి

అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ప్రజలం దరికీ మరింత మేలు చేకూర్చే విధంగా జగనన్న పాలన ఉంటుందని ప్రతి ఒక్కరికి హామీ ఇస్తు న్నామని తెలిపారు. ఈ ప్రచార కార్యక్ర మంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరంజీవి అభిమానుల మజ్జిగ పంపిణీ

### చలివేంద్రం ప్రారంభించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి బిఎం నాదల్

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి సేవా సమితి మరియు మెగా పవర్ స్టార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక నేతాజీ రోడ్డు నందు వేసవికాలం సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. మరియు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు జె వివి రాష్ట్ర కార్యదర్శి బి యం నాదల్, పట్టణ అధ్యక్షులు హరి కృష్ణ. డీటీ గౌతమ్ మాట్లాడుతూ నేడు 27వ తేదిన గణేష్ టెంపుల్ నందు ప్రధాన శిబిరాన్ని మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. కావున మెగా అభిమానులు, జన సైనికులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## అవసరానికి తగ్గట్టు నీటిని వాడుకోండి

### - ఆర్‌డబ్ల్యూఎస్ జేఈఈ ధనుంజయ




**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని సత్యసాయి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నీటిమట్టం రోజురోజుకు తరిగిపోతున్నందున ప్రజలు తమ అవసరానికి తగ్గట్టు నీరు వాడుకోవాలని ప్రస్తుతానికి సమ్మర్ స్టోరేజ్ చెరువులో రెండు మీటర్ల కన్నా తక్కువ లోతులో నీరు ఉండడం వల్ల ప్రజలు మంచినీటి వినియోగం తక్కువ చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ జేఈఈ ధనంజయ పేర్కొన్నారు. రాబోవు ఎండాకాలంలో నీటి వినియోగం అధికంగా ఉంటుందంటూ తగ్గ జాగ్రత్తలు పాటించవలసిందిగా గ్రామస్తులకు తెలియజేశారు.

## కన్నుల పండుగగా మారెమ్మ జాతర

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో మంగళవారం మారమ్మజాతర కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళవారం ఉదయం వందలాది మంది మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మారెమ్మదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు కొంగుబంగారంగా కొలిచే మారేమ్మ దేవతకు పండ్లుఫలహారాలు, పూలను సమర్పించి వారు మొక్కుబడులను తీర్చుకున్నారు. గ్రామసర్పంచ్ విశాలాక్షి వన్నూరురెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుందుర్పి ఎస్ఐ వెంకటస్వామి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# గర్భిణీ మృతిపై కలెక్టర్ ఆరా

### సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత స్పందించిన ఐసిడిఎస్ అధికారులు

### అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ సీరియస్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఫాదర్ ఫెర్రర్ విగ్రహం ఎదురుగా మొన్న చనిపోయిన అంజలి సంబంధించిన వివరాలను కలెక్టర్ ఆరా తీయడం జరిగింది. అనంతపురం నగరంలో అమానవీయ సంఘటన చోటు చూసుకుంటే అధికారుల స్పందించరా అంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వారికి వెంటనే సహకారాలు అందించాలని ఆదేశించారు. పిల్లల వయసు వారి విద్య మరియు వసతి గురించి వెంటనే అధికారులు స్పందించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ రెవెన్యూ పోలీస్ చైల్డ్ లైన్ మరియు బాలల పరిరక్షణ సమితి సంయుక్తంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లలను ఐసిడిఎస్ పిడి డాక్టర్ బి.యన్ శ్రీదేవి సమక్షంలో అమ్మాయిని బాలసదనం నందు అబ్బాయిలు ఇద్దరినీ జీవని రోటరీ పురం ఆర్ఫన్ హోంనంద్ చేర్పించడం జరిగింది. పిల్ల నానమ్మ అయిన తులసమ్మను రేపు వృద్ధాశ్రమంలో చేర్పించడం జరుగుతుందని పిల్లలకు సంబంధించిన వసతి విద్య అన్నిటిని అందించడం జరుగుతుందని ఐసిడిఎస్ పిడి తెలపడం జరిగింది. పోలీస్ డిపార్ట్మెంట్ అంజలిది అనుమానాస్పద మృతి అని కేసు నమోదు చేసుకోవడానికి వివరాలు సేకరించారు. ఆర్డీవో, ఆర్ఐ, వీఆర్వోలు, సిఆర్పి లు కూడా పిల్లల బాగోగుల గురించి విచారించి రిపోర్ట్ ను తయారు చేయడం జరిగింది.



# ఏమప్పా..మళ్లీ రిపీటేనా!?..

మొదటి పేజీ తరువాయి




చేస్తున్నారని తెలిసింది. ఈయన చేసే వక్ర పనులకు ఏ ఉన్నత అధికారి అడ్డు రాకుండా నేటికీ ఓ తాజా మాజీ ప్రజా ప్రతినిధి ( తన బంధువే అన్నట్లుగా ) పేరు వాడుకుంటున్నారని తెలిసింది. ఈయనకు ఆ విభాగంలోని పలుచోట్ల నుండి నెల మాముళ్లు ఉన్నాయని కార్యాలయ విశ్వసనీయ వర్గాల సమాచారం. తాజాగా ఇటీవల ఒకటి వెలుగులోకి... సిలిండర్ డోర్ డెలివరీ టెండర్ పిలవకుండా... ‘ నేలమయ్య ఇదేందయ్యా’ అంటూ మేజర్ న్యూస్ కథనం రాసిన తర్వాత సిలిండర్ డోర్ డెలివరీ టెండర్ పిలవడం జరిగింది. అయితే ఆ టెండర్ కాలం చెల్లిపోయినప్పటికీ పాత వారికే కట్టబెట్టేలా ఈ శాఖలోని ఓ రెడ్డి అధికారి తనదైన రీతిలో వారితో కమిట్ అయినట్లు తెలిసింది. వాస్తవానికి 2023 ఫిబ్రవరి నెల ఆఖరుకు, మార్చి మొదటి వారానికి గత టెండర్ రద్దు అవుతున్నట్లుగా మళ్లీ కొత్త టెండర్ పిలవాల్సి ఉండగా ఎలక్షన్ కోడ్ సంబంధం లేని ఈ శాఖకు, ఎలక్షన్ కోడ్ ముసిగేసి పాత వారికే అనంతపురం పరిధిలో సిలిండర్ డోర్ డెలివరీ కట్టబెట్టేందుకు ఆ శాఖలోని రెడ్డి అధికారి సన్నద్ధమయ్యారని తెలిసింది. ఈ అధికారి మొదటి నుండి ఆ శాఖలో పక్క కమర్షియల్ అన్న అవినీతి ఆరోపణలు బహిర్గతంగా వినిపిస్తున్న ఏ ఉన్నతాధికారి అటువైపు దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది.

ఈ రెడ్డి అధికారి సివిల్ సప్లై విభాగంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్గా, అకౌంట్స్ మేనేజర్గా, గ్యాస్ ఏజెన్సీల మేనేజర్గా, ఇలా మూడు, నాలుగు సీట్లను తన పరిధిలో ఉంచుకొని అక్రమంగా సంపాదిస్తూ రూ.కోట్లకు పడగలెత్తాడని పక్కా విశ్వసనీయ సమాచారం. ఈ కథనంపై ఉన్నత అధికారులు, దర్యాప్తు సంస్థల అధికారులు ఏ మేరకు స్పందిస్తారో అన్న వివరాలను సమగ్రంగా మేజర్ న్యూస్ మరో కథనాన్ని ప్రచురించేందుకు సంసిద్ధంగా ఉందని పాఠకులకు తెలియజేస్తున్నాము.

# ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలి..

మొదటి పేజీ తరువాయి

పనులు పూర్తయ్యాయని, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు ఏప్రిల్ మొదటి వారంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎక్కడ పొరపాటు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చా. తప్పకుండా అమలు చేయాలని అలాగే ఎంసిసి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎఫ్ఎస్టిటి ( ఓటర్లను ప్రోలోభాలకు గురి చేసేందుకు డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ వంటి చర్యలను నిరోధించడం కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ టీం) అలాగే ఎస్ఎస్టి (సర్వే లైన్స్ స్టాటిస్టికల్) టీంలు, ఎంసీఎంసీ( మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) వివిఎస్టి (వీడియో సర్వే లైన్స్ టీమ్ లు వివిటి (వీడియో వీడియో వ్యూయింగ్ టీంలు జిల్లాలో ఉన్న ఆయా నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన నిర్ధారణ జరిగితే సత్వరమే ఎన్నికల కమిషన్ కు లేదా జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారానికి సంబంధించి అన్ని అనుమతులు పొందే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన ఓటర్లకు ఫారం 6 ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18 నుండి నామినేషన్ పక్రీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఓనర్ బిల్ ప్రాంతాలు జీరో ఉండాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక బందోబస్తు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

### ఇంటి నుండి ఓటు వేయడానికి..
### అర్హులు ఎవరు.. దరఖాస్తు ఎలా....

లోక్‌సభ ఎన్నికల్లో తొలిసారిగా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే వెసులుబాటును ఎన్నికల సంఘం (ఈసీ) అందుబాటులోకి తెచ్చింది. అందులో భాగంగా 85ఏళ్లు పైబడినవారు, 40శాతానికి పైగా అంగ వైకల్యం ఉన్నవారు ఇంటి నుంచే ఓటు వేయవచ్చు. పోలింగ్ సిబ్బంది ఓటరు ఇంటి వద్దకే వచ్చి ఓటు వేయించుకుంటారు. నిబంధనలకు అనుగుణంగా ఓ కంపార్టుమెంట్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ను తెస్తారు.

ఇంటి నుంచే ఓటేసే వెసులుబాటును ఉపయోగించుకోవాలనుకునే వృద్ధులు, దివ్యాంగులు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 5 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకోసం ఫారం 12డి నింపి రిటర్నింగ్ అధికారికిగానీ, సహాయ రిటర్నింగ్ అధికారికిగానీ పంపించాలి. దరఖాస్తు చేసుకునేవారు తమ పూర్తి చిరునామా, సంప్రదించాల్సిన ఫోన్ నంబరు పొందుపరచాలి. ఈ దరఖాస్తు ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

దరఖాస్తులను అందుకున్న తర్వాత సంబంధిత దరఖాస్తుదారుల ఇళ్లకు బూత్ స్థాయి అధికారులు వెళ్తారు. అర్హతలను బట్టి ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయం కల్పించాలా వద్దా అనేది నిర్ణయిస్తారు. అర్హత ఉంటే దరఖాస్తుదారుల ఇంటికి అధికారులే వెళ్లి ఓటు వేయిస్తారు. 12 డి ఫారం బిఎల్ఓ మాత్రమే వృద్ధులకి దరఖాస్తుల అందజేస్తారు.

అనంతరం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం ద్వారా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ విధానం కూడా అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ, నగదు, మద్యం ,డ్రగ్స్, ఆయుధాలు తదితర వాటి అంతరాష్ట్ర తరలింపు పై కూడా పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉందని, పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఏవైనా పెండింగ్ పనులు ఉంటే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులకు కేటాయించిన బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ఆయా శాఖలు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు.

డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు చేపడుతున్న చర్యల్లో ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీసు శాఖతో సమన్వయ సహకారాలతో అప్పగించిన పనులను పూర్తి చేయాలన్నారు. సి విజిల్ యాప్, ఈవీఎం పనితీరు గురించి వెల్లడించారు. నియోజకవర్గ ప్రత్యేక బృందాలు పోలింగ్ స్టేషన్ల లోపల మరియు వెలుపల వీడియో గ్రాఫర్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, నియోజకవర్గ ఎన్నికల అధికారులు పుట్టపర్తి భాగ్య రేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి , మడకశిర గౌరీ శంకర్, డీఎస్పీలు, సిఐలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ట్రబుల్ మాంగర్స్ తాట తీస్తాం...

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం...
- విస్తృతంగా వాహనాల తనిఖీ..
- గ్రామాల్లో ఘర్షణలకు దిగితే ఉపేక్షించం...
- చట్టానికి లోబడి ఉంటే ఫ్రెండ్లీ పోలీస్..
- అతిక్రమిస్తే కఠిన చర్యలు.. : సిఐ శివ రాముడు

**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న 14 నియోజకవర్గాల్లో ఉరవకొండ నియోజకవర్గం కొంత భిన్నమైనది. ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థి గెలిచిన పెద్దగా మెజారిటీ ఉండదు. ఉమ్మడి అనంత జిల్లాలోని **టఫ్ ఫైట్.. టగ్ ఆఫ్ వార్ కు కేరాఫ్ గా ఉరవ కొండ నియోజకవర్గం** నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి ఈ నియోజకవర్గంలోని కూడేరు మండలంలో ఎన్నికలు అంత ఈజీ కాదు. అయినప్పటికీ... సిఐ శివరాముడు తీసుకుంటున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు సిఐ శివరాముడు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సూర్య ( మేజర్ న్యూస్) తో మాట్లాడారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరు శాంతియుతంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బందిని సమన్వయం చేసుకొని ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ.. ప్రజలను చైతన్య పరుస్తూ గొడవలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నా మన్నారు. అక్రమ మద్యం విక్రతలపై దాడులు నిర్వహిస్తున్నారు. అలాగే మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఎవరై నా రూ. 50 వేలకు మించి నగదు బంగారం ఇతర కానుకలు రవా ణా చేస్తే ఖచ్చితమైన రసీదులు ఆధారాలు చూపాల్సి ఉంటుందన్నా రు. లేనిపక్షంలో వాటిని సీజ్ చేస్తామని, ప్రజలు ఈ విషయంలో సహకరించాలన్నారు.

**చట్టానికి లోబడి ఉంటే ఫ్రెండ్లీ పోలీస్..**

## ట్రబుల్ మాంగర్స్ తాటతీస్తాం..
### సిఐ శివ రాముడు మాస్ మార్నింగ్..

ట్రబుల్ మంగర్స్ తాట తీస్తామని సీఐ శివరాముడు మాస్ వార్నింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు




సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ట్రబుల్ మంగర్స్, రౌడీ షీటర్లు పాత కేసుల్లో నిందితులను పోలీస్ స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. గత నేర చరిత్ర కలిగిన వారి జీవన విధానం, స్థితిగతులపై ఆరా తీస్తున్నామన్నారు. పాత వ్యవహారాలు పునరావృతమైతే చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. కింద స్థాయి సిబ్బంది కూడా పాత నేరస్తుల పై నిరంతర నిఘా ఉంచాలని.. ప్రజలు కూడా ఏ చిన్న సమస్య ఉత్పన్నమైన తక్షణమే తన 94407 96814 నంబర్ కు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు తక్షణ చర్యలు ఉంటాయన్నారు.

ప్రజల రక్షణ తమ ప్రధాన కర్తవ్యం. ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో ఇదివరకే ప్రజలకు అండగా ఉన్నామంటూ కవాతు నిర్వహించాం. చట్టానికి లోబడి ఉన్న వారందరికీ తాము అత్యంత దగ్గరి స్నేహితులం. అలా కాకుండా చట్టాన్ని అతిక్రమిస్తే వారు ఎవరైనా ఎంతటి వారైనా.. పీచ మనస్తామని సిఐ శివ రాముడు తనదైన శైలిలోఘాటుగా హెచ్చరించారు. పాత పంథా కొనసాగించినా.. హింసకు ప్రేరేపించినా.. గొడవలకు పాల్పడినా.. అల్లర్లకు దిగినా.. తస్మత్ జాగ్రత్త.

# జగన్‌ను ఓడించడమే లక్ష్యం

జగన్ ఓడించడానికి లక్ష కారణాలు ఉన్నాయి

మద్యపాన నిషేధం అని చెప్పి.. లక్షల మందిని అనారోగ్యం పాలు చేశారు

**మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రజలు సీఎం జగన్ ను ఓడించడానికి లక్ష కారణా లు ఉన్నాయని మాజీ మంత్రి పరి టాల సునీత అన్నారు. ఆయన ఐదేళ్ల పాల నలో ఏ వర్గానికి మంచి చేయలేదని విమర్శలు గుప్పించారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 85% నెరవేర్చలేదన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చానని అబద్ధాలు చెబుతున్నారని విమర్శలు చేశారు. మద్యపాన నిషేధంపై మాట తప్పడమే కాకుండా అదే మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని... రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడారని విమర్శలు చేశారు. లక్షలాది మందిని రాష్ట్రంలో అనారోగ్యం పాలు చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కరెంటు రేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడని..9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి.. 64 వేల కోట్లు భారం మోపాడన్నారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడని..మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాడన్నారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ ఇచ్చి.. జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఇసుక దోపిడీకి పాల్పడుతూ సామాన్యులకు ఇసుక లేకుండా చేశారన్నారు. దీని ద్వారా భవన నిర్మాణ కార్మికులపై కూడా తీవ్ర ప్రభావం పడిందన్నారు. 25 లక్షల ఇళ్ల నిర్మాణంపై మాట తప్పాడన్నారు. ఇక రైతుల విషయంలో జగన్ చేసిన అన్యాయానికి వారు కోలుకోలేకుండా పోతున్నారని విమర్శలు చేశారు. కేంద్రం ఇచ్చే సాయంతో పాటు 15 వేల రూపాయలు ఇచ్చి వారి జీవితాలను మార్చేశామన్నట్టుగా ప్రకటనలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఇలా చెబుతూ పోతే జగన్ చేసిన మోసాలు అన్ని ఇన్ని కావన్నారు. ఈ ఐదేళ్లలో 8 లక్షల కోట్లకు పైగా అక్రమార్జన చేసిన జగన్ ను ప్రజలు కచ్చితంగా ఇంటికి పంపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాప్తాడు మండల టీడీపీకన్వీనర్ కురుబపంపు కొండప్ప, బోయ జయరాములు పాల్గొన్నారు.

## స్వామి వారి నీరాజనం పేరుతో.. పాట ఆవిష్కరణ



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమత్ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. స్వామి వారి ని మరింతగా భక్తులు చెరువు చేయడానికి శ్రీ స్వామివారికి నీరాజనం పేరుతో హైదరాబాద్కు చెందిన గాయకుడు శ్రీ పూర్ణచంద్ర నూతన పాటను మంగళవారం పట్టణంలోని కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర, కార్తీక్ , చక్రి లకు ఆలయ యువ ఆధ్వర్యంలో సత్క రించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజే శారు. కార్యక్రమంలో లక్ష్మన్న, రేవూరి కళ్యాణ్ ,హరిప్రసాద్, రాజేంద్ర ,చంద్ర శేఖర్, సాయికుమార్, పురు షోత్తం, మధుసూదన్, నాగమల్లు, న్యాయవాది లోకేశ్వర్ రెడ్డి, ప్రసాద్, బాలకృష్ణ , సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

## సాగునీరు అందిస్తే....
### అంతర్జాతీయ స్థాయి పంటలు పండిస్తారు
### రోడ్ షోలో అమిలినేని

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం ఐదుకల్లు



గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా అమిలినేని మాట్లాడుతూ ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తే ఇక్కడి రైతులు అంతర్జాతీయ పంటలు పండిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ళలోపు కాలువలు పూర్తి చేసి నీరు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. యువత ఎక్కువుగా ఉన్న ప్రాంతం కావడం వారికి తగిన ఉపాధి అవకాశలు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. గ్రామంలోని ఈరప్ప కుంటకు పైప్ లైన్ ద్వారా నీరు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని, గ్రామంలో అవసరమైన చోట సీసీ రోడ్లు వేస్తాంమని, గొర్రెలు, పశువులకు ఇన్సూరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. తనయుడు అమిలినేని యశ్వంత్ యువతను పలకరిస్తూ రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబు నాయుడి చేతుల్లో ఉందని అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలాని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెట్టు తలకిందుల తపస్సులు చేసిన
# ఓటమి ఖాయం : ఎమ్మెల్యే కాపు
### మెట్టు నీ నటన ఆపు... ప్రజలు గమనిస్తున్నారు



**రాజకీయ వ్యభిచారి మెట్టు... నీ నీచ బుద్ధిని ప్రజలు తిరస్కరిస్తారు : కాపు రామచంద్రారెడ్డి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తలకిందు తపస్సులు చేసి, నీ మాయ మాటలు, నటనకు, త్వరలోనే స్వస్తి ప్రజలు పలుకుతారని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మండిపడ్డారు. రాయదుర్గం వైసిపి రెబల్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అసమర్థుడని తన స్వార్థం కోసం ప్రజలను పార్టీ నాయకులను ఉపయోగించుకొని తన స్వలాభం కోసం నమ్మిన వారిని తడగుడ్డతో కోసే రకమని కాపు రామచంద్రారెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విచ్చలవిడిగా డబ్బులు పంచి తాడిపత్రి కాంగ్రెస్ ఎంపీటీసీలను కౌన్సిలర్లను డబ్బుతో కొని నేను గెలిచిన సమర్థుడని చెప్పుకోవడం, రాజకీయ వ్యభిచారంగా ఉందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు విజ్ఞులని నటన చేసి, జీవించే వారిని 50వేల ఓట్ల ఓటమితో మెట్టు గోవింద రెడ్డికి పతనం తప్పదన్నారు వైయస్సార్ కాంగ్రెస్ ఆవిర్భావ దినం నుండి వైసీపీ క్యాడర్ను పెంచిన నన్ను అధిష్టానానికి లేనిపోనివి చెప్పి చీమలు పెట్టిన పుట్టలో, పాములు చేరినట్టు, మెట్టు గోవింద్ రెడ్డి ప్రవర్తన ప్రజలందరికీ తెలుసునన్నారు. గత 15 సంవత్సరాల నుండి వైసిపి పార్టీని బలోపేతం చేసిన నన్ను విమర్శిస్తూ, పబ్బం గడిపే మెట్టు గోవిందరెడ్డి నీవు సమర్థుడా అంటూ విమర్శలు గుప్పించారు. 2004లో ప్రజలకు డబ్బులు పంచానని చెప్పింది నీవు కాదా, గెలిచిన ఓడిన ప్రజలలో ఉండి ప్రజలకు అందుబాటులో నుండి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని నాయకున్ని సమర్థుడని భావించవచ్చు. అయితే నీ స్వార్థపూర్వ రాజకీయాల కోసం, నీ వ్యాపారాల కోసం రాజకీయ పార్టీ నాయకునిగా చలామణవుతు, నేను సమర్తునని చెప్పుకోవడం నీకు సిగ్గుచేటు అన్నారు. నేను సమర్తుడిని మీడియా ముందు ప్రగడ్ బాలు పలికే మెట్టు గోవిందరెడ్డి ఏపీఐసీసీ చైర్మన్‌గా ఉండి రాయదుర్గం ప్రజలకు రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి నీవు ఏమి చేసావో చెప్పాలని మెట్టుని విమర్శించారు. సోషల్ మీడియాలో నేను సమర్తునని చెప్పుకోవడం కాపు తప్పుపట్టారు. రాయదుర్గం ప్రాంతాన్ని అధికార పార్టీలో ఏపీఐసీసీ చైర్మన్‌గా ఉండి ఒక అభివృద్ధి పని చేయని నీవు ఎమ్మె ల్యేగా గెలిచి రాయదుర్గం ప్రజలకు నీవు అభివృద్ధి చేస్తావా, అప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు అభివృద్ధి చేస్తానని, చెప్పుకోవడం సమర్థుని లక్షణమా అసమర్థుని లక్షణమా అంటూ విమర్శలు గుప్పించారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో నిన్ను దుర్గం ప్రజలు చిత్తుచిత్తు ఓడించడం ఖాయమని కాపు రామచంద్రారెడ్డి అన్నారు.



## ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెట్టు గోవిందరెడ్డి
### నన్ను ఆశీర్వదించండి...
### అభివృద్ధి చేస్తా - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలోని 21వ వార్డులో రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాయదుర్గం అభివృద్ధి నోచుకోవాలని, పర్యటనలో భాగంగా ఆత్మీయత పలకరింపులలో ప్రజలను ఆయన కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రెండవసారి చేపడితే ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందుతుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను గెలిపించి రాయదుర్గం అభివృద్ధిని చేసుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అనంతరం వార్డులోనున్న ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో పార్టీలోకి చేరిక

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన 40 మైనార్టీ కుటుంబాలు మంగళవారం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ సమక్షంలో టిడిపిని వీడి వైసిపి లోకి చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమం కార్యక్ర మాలకు ఆకర్షితులమై టీడీపీ ని వీడి వైఎ స్సార్సీపీలో చేరడం జరిగిందన్నారు. వైస్సార్సీపీలోకి చేరిన వారిలో షేక్ మక్తుమ్, మాజిద్ ముక్తావలి, షేక్ హుస్సే న్, షేక్ బాబ్జా న్,ఇమామ్, మహమ్మద్ ,ఇమామ్ షా, షేక్ పప్పీలి సాబ్ , షేక్ అమీర్, చంద్ భాష, యస్. భాష, హోసరుద్దిన్, ఖాసీం, షేక్ యర్ర భాష, హుస్సేన్ తదితరులు ఉన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ చాంద్ భాషా, తబ్రోజ్ , బిఎస్ తబ్రౌజ్, వైకాపా నాయ కులు కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొ న్నారు.

## సైన్స్ పరీక్షకు 3074 మంది గైర్హాజరు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలలో భాగంగా సోమవారం నిర్వహించిన బయోలాజికల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి రెండు పరీక్ష కేంద్రాలు, ఏసి రెండు పరీక్ష కేంద్రాలు ఫ్లయింగ్ స్పాట్స్ 27 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బయోలాజికల్ సైన్స్ పరీక్షకు రెగ్యులర్ 31330 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 30944 మంది విద్యార్థులు హాజరు కావడంతో 386 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రైవేట్ 5057 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2369 మంది హాజరు కాగా 2688 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. లిఓపెన్ స్కూల్ పరీక్షల్లో..లి భాగంగా ఇంటర్మీడియట్ 2599 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 2391 మంది హాజరు కాగా 208 మంది గైర్హాజరయ్యారు. ఓపెన్ పదో తరగతిలో 850 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 778 మంది హాజరు కాగా 72 మంది గైరహాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ..



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎరువు దుకాణాలని వ్యవసా య అధికారి సోమశేఖర్ తనిఖీ చేశారు. అనంతరం మండలంలో ఎన్నికల నియమా వళిని పాటిస్తూ రైతులకు ఎరువుల పంపిణికి సంబంధించిన పర్యవేక్షణ చేపట్టారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రైతు భరోసా కేంద్రం యందు, ప్రైవేట్ డీలర్స్ లో రైతులకు ఎరువుల పంపిణీ సంబంధించి ఎన్నికల నియమాలను అధికారులు, డీలర్స తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.

## మైనార్టీల అభివృద్ధికి సీఎం జగన్ ప్రాధాన్యత

### - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మైనార్టీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా అత్యధిక అభివృద్ధి చెందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 4వ రోడ్ చాందిని మసీదు బయట ముస్లిం మత పెద్దలకు వైసీపీకి ఓటు వేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహమ్మద్ వసీం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్ ,జిల్లా వక్స్ బోర్డ్ అధ్యక్షుడు కాగజ్ ఘర్ రిజ్వాన్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ మత పెద్దలకు వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలకు చేకూరుతున్న ఆర్థిక, రాజకీయ లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. అందులో ప్రతి మైనార్టీ కుటుంబానికి మేలు కలుగుతొందన్నారు అర్బన్ నియోజకవర్గంలో సైతం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి 9 మందికి కార్పొరేటర్లుగా అవకాశం కల్పించడంతోపాటు మేయర్ గా, మార్కెట్ యార్డ్ చైర్మన్ గా, జిల్లా వక్స్‌బోర్డు అధ్యక్షులుగా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నగరంలో ముస్లింలకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రహంతుల్లా, ఇషాక్ , కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్,వైసీపీ నాయకులు నియాజ్, కే ఎం బాషా,దాదా ఖాలదర్,వేముల నదీమ్, హబీబుల్లా, షేక్షావలి , అమ్ము , కిషోర్, మదార్ వలి, అన్సార్ పాల్గొన్నారు.



## వాలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చడమా...

### - జనసేన నాయకుడి నాలుక కోసేస్తాం : వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ఆగ్రహం..



**అగళి మేజర్ న్యూస్:** వాలంటీర్లను టెర్రరిస్టులతో పోల్చుతూ ఆరోపణలు చేసిన జనసేన అధ్యక్షుడు, టిడిపి నాయకులపై మడక శిర వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అగళి లోని వైకాపా పార్టీ కార్యాలయంలో ఈర లక్కప్ప మాట్లాడుతూ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని వాలంటీర్లపై టీడీపీ నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల అమలులో, పింఛన్ల పంపిణీ అమలులో దేశానికే ఆదర్శంగా వాలంటీర్లు ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని వారిని ఉగ్రవాదులతో పోల్చడం టిడిపి, జనసేన నాయకుల దుష్టపన్నాగాలకు నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రజలంతా వాలంటీర్లను తమ సొంత బిడ్డల్లా ఆదరిస్తుంటే టిడిపి, జనసేన నాయకులు మాత్రం నక్సలైట్లు, టెర్రరిస్టులు , స్లీపర్ సెల్స్ తో పోలుస్తూ వారిని అవమానపరచడం బాధాకరమని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప అన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని టిడిపి నాయకులు తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. దీన్ని చూసి ఓర్వలేక మతిభ్రమించి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. మళ్లీ మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలతో పునరావృతం అయితే జనసేన అధ్యక్షుడిని నాలుక కోసేస్తామని ఈ ర లక్కప్ప మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదలందరికీ నిస్వార్ధంగా విద్యార్థులు రైతులు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారన్నారు. రేపు జరిగే ఎన్నికలలో కచ్చితంగా తాము ఓడిపోతామనే భ్రమలో టిడిపి జనసేన నాయకులు ఉన్నారని అన్నారు. జనసేన అధ్యక్షుడిని ఉద్దేశించి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉంటుందని నీకు నచ్చకపోతే ప్రతి ఒక్క పార్టీలో కూడా నీవు చేరుతున్నావని,నీవు ఒంటరిగా పోటీ చేయలేక,అన్నీ పార్టీలతో కలిసి పోతున్నావని, నీలాంటివారు 90 పార్టీలతో కలసి వచ్చిన జగనన్న విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. రెండోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని 175 సీట్లకు 175 సీట్లు గెలిచి మరొక్కసారి గెలిచి సుపరిపాలన అందిస్తారని ఈరలక్కప్ప ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జిల్లా వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, ఎంపీటీసీ సతీష్, నాయకుడు చంద్రప్ప, సర్పంచులు ఎంపీటీసీలు వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## మరోసారి జగనన్నను ఆదరించండి

### - ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూల్



**కదిరి, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కొత్త చరిత్ర సృష్టించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వాన్ని ప్రభుత్వాన్ని మరోసారి తెచ్చుకుందామని, మరోసారి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూ ల్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 6, 24వ వార్డులలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మ క్బూల్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొ న్నారు. ఈ సందర్భం గా వార్డులోని ప్రతి గడపను వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బిఎస్ మక్బుల్ అహ్మద్ ను ఎమ్మె ల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిం చారు. సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రతి అక్క చెల్లెమ్మలను సొంత కుటుంబ సభ్యులు లాగా భావించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన న్నను మరోసారి అదిరిం చాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడ టానికి, దేశంలో ఎక్క డా లేనివిధంగా జగన న్న చేదోడు, వైఎస్ఆర్ ఆసరా వంటి పథకాల ద్వారా ప్రతి పేద మహి ళకు లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన న్నను దక్కుతుం దన్నారు. ప్రతి పేద విద్యార్థి చదువుకో వాలన్న ఆశయంతో అమ్మబడి, విద్యా దీవెన, వసతి దీవన వంటి పథకాలు అమ లు చేస్తూ నేరుగా తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసిన జగనన్నే మళ్ళీ రావా లన్నారు. సొంత ఇంటి కల నెరవేర్చడానికి రాష్ట్రంలోని ప్రతి పేద మహిళ పేరు మీద ఇంటిపట్టా ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం చేసిన జగనన్నతో పాటు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీఎస్ మక్బూల్ గారికి ఓటు వేసి మరోసారి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వాన్ని తెచ్చుకుందాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజీమున్నీసా, వైస్ చైర్ పర్సన్ కొమ్ము గంగాదేవి, కౌన్సిలర్లు రాంప్రసాద్, షాహిన్, కోఆప్షన్ మెంబర్ బాబా ఫక్రుద్దీన్, వైఎస్ ఆర్సిపి నాయకులు దుర్గం బాబ్జాన్, సనావుల్లా, షమీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి

### - హిందూపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బికే పార్థసారధి, పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

పెనుకొండ, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండల కేంద్రం నందు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీకే పార్థసారథి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పెనుకొండ నియోజక వర్గం , హిందూపురం పార్లమెంట్ ఎంపితో పాటు పార్లమెంట్ లోని అన్ని నియోజకవర్గాలు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయాలని తెలియజేశారు. పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి గ్రూపులు, విభేదాలు లేవని అందరూ కలిసి కట్టుగా పని చేద్దామని సవితమ్మ తెలియజేశారు. వైసిపి పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా ఆసక్తిగా ఉన్నారని, వైసీపీ పాలనలో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, వచ్చేది టిడిపి జనసేన బిజెపి ప్రభుత్వమే రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని కావున వచ్చే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి పెనుకొండలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేద్దామని, అదేవిదంగా పార్లమెంటు అభ్యర్థి పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని సవితమ్మ తెలియజేశారు. నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలం, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మని మరియు ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపిద్దామని మీరందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఇద్దరినీ గెలిపించాలని తెలియచేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, పరిశీలకులు నరసింహారావు గోరంట్ల, పరిగి, సోమందేపల్లి, రొద్దం, పెనుకొండ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచార కార్యక్రమం గురించి చర్చించారు.



# ధర్మవరం బిజెపి టికెట్ గోనుగుంట్లకే కేటాయించాలి

**- భారీ ర్యాలీ చేపట్టిన అభిమానులు బిజెపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరాన్ని ప్రశాంతంగా తీసుకు రావాలంటే గోనుగుంట్ల సూర్యనారాయణ తోని సాధ్యమవుతుందని అందుకు బిజెపి టికెట్ ను ఆయనకే కేటాయించాలనీ డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు అభిమానులు కదం తొక్కారు. మంగళ వారం భారీ ఎత్తున ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, మెయిన్ బజార్, అంజుమన్ సర్కిల్, పాత మునిసిపల్ ఆఫీస్, కళా జ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు తరలి రావడంతో ప్రధాన వీధులన్నీ కెక్కిరిసిపోయా యి. బిజెపి నాయకులు సుదర్శన రెడ్డి, డిష్ రాజు, దేవేంద్ర నాథ్ రెడ్డి నారాయణస్వామి తదితరులు మాట్లాడుతూ ధర్మవరం ప్రశాంతతను తీసుకువచ్చిన గోనుగుంట్ల సూర్యనారాయణ తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని కొనసాగించాలని వారు కోరారు. ఎవరో బయట వారిని తీసుకొస్తే ప్రజలు ఆదరించే పరిస్థితి ఉండదని ఇలాంటి తరుణంలో వైసిపికి లబ్ధి చేకూర్చినట్లు అవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 2014-2019 మధ్యలో ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన గోనుగుంట్ల సూర్యనారాయణ హయాంలో నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రశాంతమైన వాతావరణం లో జీవించేలా కృషి చేశారన్నారు. గోనుగుంట్ల చేసిన కృషి ఇప్పటికీ ప్రతి ఒక్కరూ నెమరు వేసుకుంటున్నారంటే ఆయన చేసిన సేవలే అందుకు తార్కానమన్నారు. వైసిపి అరాచకాలకు దౌర్జన్యాలు భూ దోపిడీలను అరికట్టి ధర్మవరం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనిచేశారన్నారు. తిరిగి ధర్మవరం టికెట్ గోనుగుంట్ల సూర్యనారాయణ కేటాయిస్తే బంపర్ మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపిస్తామని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సైకో జగన్ ను ఓడించి ఇంటికి పంపాల్సిన అవసరమే ఎంతైనా ఉందని అందుకు పార్టీలన్నీ ఏకమై టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం ప్రజల మెచ్చే గోనుగుంట్ల సూర్యనారాయణ మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి మరింత ముందుకు వెళుతుందని వారు పేర్కొన్నారు. బేశజాలకు పోకుండా అక్కడ సైకో జగన్ ఇక్కడ కేతిరెడ్డిని ఓడించి ప్రజలకు కలకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పక్షాలుగా మన అందరి పైన ఉందన్నారు. బిజెపి అధిష్టానం గెలిచే గుర్రాలకే అసెంబ్లీ టికెట్లు కేటాయించి ప్రజల కోరికలను నెరవే ర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలకం సూర్యనారాయణ రెడ్డి, తుంపర్తి పరమేష్, భక్తవత్సల నాయుడు, చల్లాహరి, చల్లా బాలకృష్ణ, గంధమనేని నారాయణస్వామి, ముదిగు బ్బ రెడ్డప్ప, మార్కెట్ రహీం, గొట్లోరు చంద్ర, వెంకటేష్, సుజాత, రాప్టాటి రాము రాయల్, గరుగు పద్మావతి పాల్గొన్నారు.

# దాహార్తి తీర్చాలంటూ ఖాళీ బిందెలతో రాస్తాకెక్కిన మహిళలు



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర నగర పంచాయతీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న దాహార్తి తీర్చాలంటు నారీమణులు ఖాళీ బిందేలు చేత బూని మంగళవారం రాస్తా ఎక్కారు. నగర పంచాయతీ పరిధిలోని 8,9,10,11,12, తదితర వార్డులలో గత నెల రోజుల నుండి నీటి సమస్య అధికంగా ఉందని ప్రస్తుతం 20 రోజుల నుండి సమస్య జఠిలంగా మారిందని ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని మహిళలు మండిపడ్డారు. ముఖ్యంగా బోరు బావుల్లో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయిందని దీంతో ఆ బోరుబావులకు అదనపు పైపులు ఏర్పాటు చేయాలని వాటర్ మేన్ లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి గత 20 రోజుల నుండి తెలియజేస్తు న్నప్పటికీ ఏమాత్రం పట్టించు కోవడం లేదని మహిళల ఆరోపించారు. సమస్యను పర్కించే సమయం లేదని నీటి పన్నులు మాత్రం చెల్లించాలంటూ మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లను ఇంటి వద్దకు పంపిస్తున్నారని విమర్శలు గుప్పించారు. రెండు రోజుల్లోపు నగర పంచాయతీ పరిధిలో నెలకొన్న నీటి సమస్యలు పరిష్కరించ కపోతే మున్సిపల్ కార్యాల యాని కి తాళాలు వేసిముట్ట డి చేస్తామని మహిళలు హెచ్చరిం చారు.వేసవికాలం ముగిసే వరకు నీటి సరఫరా సక్రమంగా అందించాలని లేకపోతే నీటి పన్నులను మాఫీ చేయాలని నారీమ ణులు డిమండ్ చేసారు.

# ఎమ్మెల్యేగా గెలిపించండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా..

**- గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు**
**- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆలూరు సాంబశివరెడ్డి**
**- శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**



గార్లదిన్నె మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటలో ఉంటా..ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో మీ బిడ్డగా ఆశీర్వదించి అఖండ మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి.. అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఎం. వీరాంజ నేయులు కోరారు. పుట్లూరు మండలం మడుగుపల్లి, జంగం రెడ్డిపల్లి, ఎల్లుట్ల గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన చేపట్టారు. ముందుగా గ్రామాల్లో పార్టీ నాయకులు, ప్రజలు మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. పార్టీ నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకమ వుతూ మీ సోదరుడిగా మీ ముందుకు వస్తున్నా, ఆశీస్సులు అందిం చాలని కోరారు. డప్పు కళాకారులతో కలసి డప్పు దరువు వాయిం చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, మీ అమూల్యమైన ఓటును 'ఫ్యాన్ " గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ..రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న గెలుపొందాలన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో మహిళలు సంతోషంగా ఉన్నారన్నా రు. చంద్రబాబు నాయుడు ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా, సంక్షేమ పథకాలు అందించి తమ కష్టాలు తీర్చిన జగనన్నకే తమ ఓటు వేసి ఆయన రుణం తీర్చుకుంటామని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తుంటే, మనమందరం కూడా ఆయనని రానున్న ఎన్నికలలో సమిష్టిగా కృషి చేసి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కలిసికట్టుగా పనిచేద్దామ న్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న సిమెంటు లారీ.. ఆటోడ్రైవర్ మృతి



**ధర్మవరం మేజర్ న్యూస్ :** రోడ్డు పక్కన ఆగిఉన్న ఆటోను వెనుక వైపునుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొనడం తో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ధర్మవరం టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన ధనుంజయరెడ్డి(40) కూరగాయల వ్యాపారం చేసుకుం టూ కుటుం బాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున ధర్మవరం మార్కెట్ యార్డు వద్ద ఆటోలోని కూరగాయలు పరిశీలిస్తున్న తరుణంలో తాడిపత్రి నుంచి వస్తున్న సిమెంటు లారీ డ్రైవర్ నిద్రమత్తులో దూసుకువచ్చి రోడ్డు పక్కన ఉన్న ఆటోను వెనుక వైపు ఢీకొంది.ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ధనుంజయ అక్కడిక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య సునీత, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు



చెన్నై కొత్తపల్లి :(మేజర్ న్యూస్ )బీ మండల కేంద్రంలో గల ఏపీ మోడల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం (2024-25 సంవత్సరపు) ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకో వాలని కళాశాల ప్రిన్సిపాల్ వి. స్వర్ణలత తెలిపారు. అనం తరం వారు మాట్లాడుతూ ఇంటర్ కు దరఖాస్తు చేసుకు నేవారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. (https://apms. apcfss.in) ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 150 రూపాయలు ఫీజు, ఓసి బిసి విద్యార్థులకు 200 రూపాయల ఫీజు చెల్లించాలని తెలిపారు. ఆన్లైన్ విధానం ఈనెల 28 నుండి మే 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉచిత విద్యతోపాటు కళాశాలలో బోధన మాధ్యమం ఆంగ్లంలో ఉంటుంద న్నారు. విద్యను అభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవని తెలిపారు. విద్యార్థులు జిల్లాలో ప్రభుత్వం లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో పదవ తరగతి ఉత్తీర్ణులైన వారికి మాత్రమే అర్హులని తెలిపారు. ఇంటర్ ప్రవేశాలు 10వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు గమనించి, తమ పిల్లలను మోడల్ కళాశాలలో ప్రవేశాలకు మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నాటుసారా స్థావరాలపై ఎస్సై దాడులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉబిచెర్ల పంచాయతి లోని నల్లజోడు వారిపల్లి సమీపంలో మంగళవారం నాటు సారాతయారీ స్థావరాలపై ఎస్సై లింగన్న దాడులు చేశారు. దాడులలో 10 లీటర్లు నాటుసారా ను స్వాధీన పరచుకుని, తయారీ దారులపై కేసు నమోదు చేసినట్లు యస్ ఐ తెలిపారు.

# జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి..

**- వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్**



పరిగి, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి వైఎస్సార్ సీపీని గెలిపించాలని వైఎస్సార్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉష శ్రీ చరణ్ కోరారు. ఈ సందర్భంగా ఆమె నాయ కులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే పేదలకు అన్ని విధాలుగా న్యాయం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేను పథకాలను ఇంటి వద్దకే అందిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వివిధ పార్టీల నుంచి వైసీపీలోకి చేరారు. ఈ కార్యక్రమానికి పరిగి మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుందుర్పి కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకొండి

**- కేజీబీవీ ప్రత్యేక అధికారి నిర్మల**

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో కేజీబీవీలో 2024-25 సంవత్సరానికి ఆరవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఆసక్తి గల్గిన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని నిర్మల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి ఆరవ తరగతి మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ (ఎంఈసి గ్రూప్)లో ప్రవేశం కొరకు ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8008024177, 9966748149 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బెంగళూరు సమీపంలో రోడ్డు ప్రమాదం : ధర్మవరం వాసి మృతి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : బెంగళూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మవరం మండలం ఉప్పునేశనపల్లి గ్రామానికి చెందిన రైతు సాయినాథ్(47) సోమవారం మృతి చెందాడు. కుటుంబసభ్యులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు... ధర్మవరం మండలం ఉప్పునేశనపల్లి గ్రామానికి చెందిన సాయినాథ్ ఐదేళ్లక్రితం బెంగుళూరు వలస వెళ్లాడు. అక్కడ చిక్కుల్లిలో లోకేశ్కు చెందిన ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకుని కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో తన చిన్నకుమార్తె బేబిని స్కూల్ నుంచి తన ద్విచక్రవాహనంలో పిలుచుకొని వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న విద్యుత్ స్తంబాన్ని డీకొన్నాడు. ఈ ప్రమాదంలో సాయినాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన సాయినాథ్ను స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్టు బంధువులు తెలిపారు. మృతునికి భార్య వెంకటలక్ష్మి, కుమార్తెలు బిందు, బేబిలు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కుకోల్పోవడంతో కుటుంబసభ్యుల రోధనలు మిన్నంటాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



మడకశిర మేజర్ న్యూస్ : పార్టీ అండగా వుంటు వున్న పళంగా మృత్యువడి చేరడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న మంగళవారం భాది తుడి గ్రామాన్ని సందర్శించారు. మండల పరిధిలోని మెలవాయి గ్రామానికి శ్రీనివాస్ చౌడమ్మ దేవాలయంలో పూజారి వృత్తితో జీవనం సాగిస్తు వస్తు గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న , మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మెలవాయి గ్రామాన్ని సందర్శించి మృతుడు శ్రీనివాస్ పార్థీవదేహంపై పూలమాల ల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాదిత శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదారుస్తు పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. పిల్లలను మంచి చదువులు చదివించే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

## వైసీపీకి సొసైటీ అధ్యక్షులు, గురుమామిడి సర్పంచ్, వేపరాల ఎంపీటీసీ రాజీనామాలు..

### – 28న కందికుంట సమక్షంలో టీడీపీలోకి చేరిక



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలో వైఎస్ఆర్ సీపీకి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, కురుమామిడి సర్పంచ్ సుధాకర్, వేపరాల ఎంపిటిసి సోమశేఖర్ గాండ్లపెంట ఉప స ర్పంచ్ విశ్వేశ్వర్ రెడ్డి లు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఈనెల 28న కదిరి టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో తాము టిడిపిలో చేరుతున్నట్లు నాయ కులు పేర్కొన్నారు. మాజీ సొసైటీ అధ్య క్షుడు వెంకట రమణారెడ్డి మాట్లా డుతూ తాను 18 సంవత్సరాల పాటు టిడిపిలో కొనసాగా లని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే సిద్ధారెడ్డి లు మండలంలో బోగా ధమ్మ ఆలయం అభివృద్ధి, మండలా నికి హంద్రీనీవా జలాలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని చెప్పారని కానీ ఆశిం చిన మేర అభివృద్ధి లేదన్నారు. దీనితో వైసీపీకి రాజీనామా చేసి సొంత గూటికి చేరుతున్నట్లు తెలిపారు. తురుమామిడి సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ తాను సర్పంచ్ గా ఉన్నానని, ఆయన హయాంలో గ్రామీణ అభివృద్ధికి నిధులు మంజూరు తెలిపారు. వైఎస్ఆర్ తనయుడు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో సైతం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారంటే పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరుగుతుం దని విమర్శించారు. పంచాయతీరాజ్ నిధులను పంచా యతీల అభివృద్ధికి కేటాయించకుండా దారిమళ్లిచారని ఆరోపించారు. పంచా యతీ అభివృద్ధి కోసం సొంత నిధులను సైతం వెచ్చించి పను లు చేపట్టినట్లు పేర్కొ న్నారు. వైసిపి అవలంబిస్తున్న విధా నాలను పూర్తిగా వ్యతిరేకిస్తూ పార్టీకి రాజీనామా చేసి టిడిపి లో చేరుతు న్నట్లు పేర్కొన్నారు. తమతో పాటు మరికొం తమంది సైతం ఈనెల 28న పార్టీలోకి చేరుతున్నట్లు పేర్కొ న్నారు. సమావే శంలో గజ్జల సిద్ధార్థ రెడ్డి, బాబా, అక్రంభాష, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వైసీపీ గల్లంతుకావడం ఖాయం..

### – మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర సమక్షంలో చేరికలు



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** త్వరలో జరిగే ఎన్ని కల్లో వైసీపీ పార్టీ గల్లంతు కావడం ఖాయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగ ళవారం మండల కేంద్రంలో సుమారు 200 కుటుంబాలకు పైగా వైసీపీ నుంచి టీడీపీ లోకి చేరాయి. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి,భర్త పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, జనసేన ఇన్చార్జి పత్తి చంద్రశేఖర్ సమక్షంలో పార్టీలోకి చేరిన వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో అరాచక పాలనకు చరమగీతం పాడాల న్నారు. ఈ ఎన్నికల్లో తెదేపా ఉమ్మడి కూట మి అధికారంలోకి వస్తేనే ఏపీ అభివృద్ధి జరుగుతుందన్నారు. అత్యంత కీలకమైన ఈ సార్వత్రిక ఎన్నికల్లో సైకో జగన్ పార్టీ నీ బంగాళా ఖాతంలో కలపాలని అన్నారు. పుట్టపర్తి నియోజకవ ర్గంలో భూమాఫియా విష సంస్కృతినీ తెచ్చి న వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని చిత్తుగా ఓడించి సైకిల్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు.

టిడిపి అభ్యర్థి పల్లె సింధూర మాట్లాడుతూ మీ అభి మానం ఎన్నటికీ మరువలేనని ,మామ పల్లె రఘునాథ్ రెడ్డి వారిపై ఈ ప్రాంత ప్రజలు పెట్టుకున్న అభిమానానికి శిరస్సు వంచి వందనాలు. పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు గా రావడం నేను చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. చంద్రబాబు అధికా రంలోకి వస్తేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన వారిలో బొడ్డు జయన్న, వి శివశంకర్ రెడ్డి బొడ్డు భాస్కర్ బొడ్డు మల్లికార్జున బొడ్డు శంకర బొడ్డు శివన్న, తోల్ల నరసిం హులు, వి నారాయణ, వి రామచంద్ర ఆలీబా బా ,శంషీర్, సుహేల్, బాబావలి ముంట్ల భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, రత్న మ్మ,సాయికుమార్, గంగాద్రి, అంజనమ్మ, జయచంద్రారెడ్డి, ఆదిలక్ష్మి, రమణమ్మ, శ్రీనివాసులు, సునీతమ్మ, నల్లపు వెంకటరమణ, లక్ష్మీనారాయణ, పల్లపు లక్ష్మమ్మ, నరేష్, మామిళ్ళకుంట్లపల్లి చెందిన దుర్గా , కొండ ,నరసింహులు గంగాద్రి ,ఆసాధి రామస్వామి, దిగువపల్లి చెందిన లక్ష్మన్న,గంగాద్రి, వెంకట్రాముడు, చిన్న నరసింహులు లక్ష్మన్న ఆంజనేయులు నాగప్ప రామాంజ నేయులు కొక్కంటి పల్లి కిచెందిన శామీర్ భాష, శివప్ప నవీన్ కుమార్, వణుకు వా రి పల్లికి చెందిన మధు, నాగలక్ష్మి, స్వర్ణలత, రమణ, గాజుకుంటపల్లి కి చెందిన మనోహర్ నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ రంగప్ప రామచంద్ర, నరసింహనాయుడు ఉన్నారు. పార్టీలో చేనివారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ జయచంద్ర , మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, జనసేన మండల కన్వీనర్ మేకల ఈశ్వర్, బీజేపీ మండల కన్వీనర్ రంగారెడ్డి ,టీడీపీ,మాజీ కన్వీనర్లు, మాజీ ప్రజా ప్రతినిధు లు,టీడీపీ, జనసేన , బీజేపీ కూటమి కార్యకర్తలు అభిమా నులు, మహిళ నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## దంత వ్యాధులపై అవగాహన



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దంత వ్యాధులపై వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న డాక్టర్ జయశ్రీ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమా న్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు దంతముల పట్ల జాగ్రత్తలు పాటించాలని, ఉదయం నిద్ర లేవగానే నోటిని శుభ్రపచుకోవాలని, బ్రష్ ఖచ్చితంగా చేయాలని బ్రేష్ చేయు పద్దతులను తెలియపరచి నోరు శుభ్ర పరచుకొననియడల కలుగు దుష్పరిమాణాలను వివరించారు, నోటి దుర్వాసన, దంతములు పుచ్చి పోవడం, గుండెకు సంబందించిన కలగు వ్యాధులను తెలియపరచి, నోరు శు బ్రముగా ఉన్న గుండె ఆరోగ్యముగా ఉండునని ప్రతి ఒక్కరూ దంత సమస్యలు ఉన్న వెంటనే పరీక్షలు చేయించు కోవాలని అందరూ ఆరోగ్య తమైన జీవనం గడపాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సి హెచ్ ఒ నగేష్, పి.హెచ్న్ టిబి సూపర్ వైజర్లు అబిద్, రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 10వేలు ఆర్థిక సాయం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఈతోడు గ్రామం ఉప్ప వాండ్లపల్లికి చెందిన దేరంగుల వెంకట లక్ష్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షు లు డాక్టర్ బత్తల హరిప్రసాద్ మంగళవారం మృతురాలి వర్థంతి కార్యక్రమానికి కుమారుడు దేరంగుల శీనా కి రూ. 10 వేలు ఆర్థిక సాయం డాక్టర్ బత్తల వెంకటరమణ అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు నర్సిరెడ్డి, జనార్ధన్ రెడ్డి సునీల్ కుమార్ రెడ్డి, శివారెడ్డి, మహ్మదుల్లారెడ్డి, వెంక టరమణ, షామీర్ సాబ్, వెంకటరమణ, శ్రీనాథ్ రెడ్డి, చిర్రి పురుషోత్తం రెడ్డి, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్‌లో పాల్గొన్న బి.ఎస్ మక్బూల్



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధి లోని 24వ వార్డ్ లో గల షామీరియా మజీ ద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌లో వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉదయం దాదాపు 5 గంటల నుండి రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీలు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉప వాస దీక్షల విరమిం చిన అనంతరం మసీదులో నిర్వహిం చిన రోజువారి ప్రార్థన లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష, వైఎస్ఆర్సిపి యువ నాయకులు సమీర్ ఖాన్, మున్సి పల్ కౌన్సిలర్లు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో అమర్నాథ్ రెడ్డి హత్య నిందితులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని కుటా లపల్లి గ్రామానికి చెంది న తెలుగుదేశం పార్టీ నాయకుడు అమ ర్నాథ్ రెడ్డి దారుణ హత్యకు గురైన విషయం తెలిసింది. హత్యకు సంబంధిం చిన ప్రధాన నింది తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రధానంగా నలుగురు నిందితులు హత్యలో పాల్గొన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అదే గ్రామానికి చెందిన ఓ మహిళను అదుపులోకి తీసుకొని సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రధాన నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలు స్తోంది. ప్రధాన నిందితులను కేసుకు సంబంధించిన విషయాలను బయట పెట్టే అవకాశం కనిపిస్తోంది.

## వ్యక్తి ఆత్మహత్య..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరప్ప గారి పల్లి గ్రామానికి చెందిన భూపతి (36) అనే వ్యక్తి ఇంటిలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకు న్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యు లతో గొడవపడి ఇంటి లోకి వెళ్లి తలు పుకు గడియ పెట్టుకుని ఉరి పోసుకున్నట్లు తెలిపారు. మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడని తండ్రి గంగులప్ప, మృతి భార్య అశ్విని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు.

# సుపరిపాలనతో ప్రజల ఆదరణ పొందాము : ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో సుపరిపాలన అందించి రాష్ట్ర ప్రజల ఆదరణ పొందడం జరిగిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పట్టణంలోని 16వ 20వ వార్డులకు సంబంధించిన దాదాపు 325 కుటుంబంలోని వారందరూ కూడా వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్, 20వ వార్డు మేడాపురం సూరి ఆధ్వర్యంలో జరిగాయి. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఐదు సంవత్సరాలుగా కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా,




అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ, ముఖ్యమంత్రి మంచి పాలన అందించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ కూడా దాదాపు 90శాతము అమలు పరిచిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని, ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులు జగన్మోహన్ రెడ్డి చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడం జరిగిందని, మరిన్ని పనులు చేయాల్సి ఉందని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు, అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనకు తాను చేసిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, గోరకాటి పురుషోత్తం రెడ్డి, తోపుదుర్తి వెంకటరాముడు, జిలాన్ భాష, శంకర్ యుగంధర్, బేరే కేశవ పాల్గొన్నారు.

# 28న కదిరిలో టిడిపి అధినేత చంద్రబాబు ప్రజాగళం బహిరంగ సభ

**- నాయకులు, కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం చేయండి..**

**- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కదిరి పట్టణంలో ప్రజాగలం పేరుతో రోడ్ షో, బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు కదిరి నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మంగళవారం పట్టణం లోని ఆయన స్వగృ హంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమా వేశంలో టిడిపి ఇన్చార్జి కందికుంట వెంకటప్ర సాద్ మాట్లా డుతూ ఎన్నికల ప్రచార కార్య క్రమంలో భాగంగా 28న సాయంత్రం 5 గంటలకు టిడిపి అధ్య క్షుడు చంద్రబాబు నాయుడు పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదా నంకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారని తెలి పారు. అక్కడి నుండి రోడ్ షో గా వేమారెడ్డి సర్కిల్ మీదుగా పూలే సర్కిల్ కు చేరుకోవడం జరుగుతుందన్నారు. పూలే సర్కిల్ నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బహిరంగ సభకు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు, తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని తిరిగి కాపాడాలన్న అభివృద్ధి చెందాలన్నా ఆకాంక్ష లతో మూడు పార్టీలు కూటమి గా ఏర్పడ్డా యని పేర్కొ న్నారు. అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాన్ని పున్నమించి గాడీలో పెడతారని తెలిపారు. అలాగే పవన్ కళ్యాణ్ సైతం బాధ్యతగా కూటమిలో చేరడం జరిగింద న్నారు. కేంద్రం ప్రభు త్వం సాకారం, చేయూ త అవసరమ న్నారు. దేశంలో మళ్ళీ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారం కూడా రాష్ట్రానికి అవసరమని పేర్కొన్నారు. బిజెపి పార్టీ తో. కలవడం పట్ల కొందరు అపోహాలు సృష్టిస్తున్నారని వాటిని నమ్మ వద్దని తెలిపారు. కుల, మత, ప్రాంతాల అతీ తంగా కూటమిని ఆదరించా లని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో ఓటమి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. 28న జరిగే రోడ్ షో బహిరంగ సభకు ప్రజలందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకటప్ర సాద్ పిలుపు నిచ్చారు. సమావే శంలో బిజెపి, జనసేన నియోజకవర్గ ఇన్చార్ లు వేణు గోపాల్ రెడ్డి, భైరవ ప్రసాద్, న్యాయవాది నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు -2024 కు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే 33 నిత్యావసర సేవలు అందించే శాఖలకు చెందిన వారికి కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుని యోజకవర్గ ఎన్నికల అధికారులతో మరియు సెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగస్తులు వివిధ విభాగాల్లో విధుల్లో ఉంటూ పోలింగ్ రోజు ఓటు వేయలేని 33 శాఖలకు చెందిన వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందని, ఈ అవకాశాన్ని అర్హులైన ఆయా విభాగాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో రాష్ట్రంలో లోక్ సభ , శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అర్హతవున్న విభాగాల వివరాలను వెల్లడించింది. ఇందు కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించడంతో పాటు పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఫారం 12 డి లను అందుబాటులో ఉంచాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొందన్నారు. ఇందు కోసం జిల్లాలో ఒక నోడల్ అధికారిని కేటాయించడం జరిగిందన్నారు. సదరు నోడల్ అధికారి సంబంధిత ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తెలియజేస్తారన్నారు.

# అందుబాటులోకి వెహికల్ అండర్ పాస్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం వేగవంతంగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తదితమే. నగరం నడిబొడ్డున ట్రాఫిక్ సమస్యను మరింత తగ్గించాల సదుద్దేశంతో అంతర్గత రహదారిని సైతం వేగవంతంగా నిర్మించేసి, అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ వసీం అంతర్గత రహదారిలో ఆనందంగా నడుస్తూ వెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.1000 కోట్లకు పైగా నిధులతో ప్రధాన రహదారులతో పాటు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ లను నిర్మించారు. అందులో భాగంగా టవర్ క్లాక్ వద్ద నిర్మించిన ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నగరనికే అందం తెచ్చిందని, దానిని మరింత అభివృద్ధి చేస్తూ గత కొన్ని రోజులుగా చేపట్టిన వెహికల్ అండర్ పాస్ పనులు కూడా అనతి కాలంలోనే పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ అండర్ పాస్ మూలంగా 1-5 రోడ్స్,లక్ష్మీనగర్, కొవ్వూరు నగర్, రామ్ నగర్, రహమత్ నగర్ వాసులకు ప్రయాణం సులభమైనదని చెప్పారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను మరోసారి ముఖ్యమంత్రిని, అనంత వెంకటరామిరెడ్డి ను మరోసారి ఎమ్మెల్యే గా ఎన్నుకుని అనంతపురం నగరాన్ని ప్రజా సంక్షేమ పాలనతోపాటు మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వర్ఫ్ బోర్డ్ అధ్యక్షులు కాఘజ్ గర్ రిజ్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు ఇషాక్, రహంతుల్లా, కో ఆప్షన్ సభ్యుడు శంశుద్దిన్, నాయకులు గుల్జార్ పేట్ ఖాజా, దాదా ఖలందర్, దాదు, వేముల నదీమ్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# నేడు నారసింహుని మోహిని ఉత్సవం



**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి లక్ష్మీనరసింహుడు మోహిని రూపంలో తిరుమాడ వీధులలో భక్తులకు దర్శన మివ్వన్నారు. రాత్రి 9 గంటలకు ప్రత్యేక పూలతో శ్రీవారిని విశేషంగా అలంకరించి మోహిని రూపంలో తిరు వీదులలో ఊరే గింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన కోట వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ ఉభయ దారులుగా వ్యవహరిస్తారు. బ్రహ్మోత్సవాలలో కళ్యాణోత్సవం బ్రహ్మ గరుడసేవ మోహిని ఉత్సవం బ్రహ్మరథో త్సవం ప్రధాన మైన ఉత్సవాలు. మోహిని అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. పట్టణం లోని శ్రీవారి కాపులు నివాస గృహాల వద్దకు స్వామివారి ని అర్చకులు తీసు కెళ్తారు. బుధవారం రాత్రి ప్రారంభమయ్యే మోహిని ఉత్సవం ఊరేగింపు గురువారం వరకు కొనసాగుతుంది.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన

# రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని స్థానిక రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి మంగళవారం తిరుపతిలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచార తీరును మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అనుమానాలు సందేహాలకు తావు లేకుండా నేతలందరూ సమిష్టిగా కలిసి మడకశిర వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పను గెలిపించాలని సూచించారు. ఇటీవల మడకశిర నియోజకవర్గంలోని పలు మండలాల నేతలు మంత్రిని కలిసిన నేపథ్యంలో తాజాగా రవిశేఖర్ రెడ్డి కూడా మంత్రిని కలిసి స్థానిక పరిస్థితుల్ని వివరించారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు పోకల అశోక్ కుమార్ కూడా పాల్గొన్నారు.



# ఘనంగా అచ్చం నాయుడు జన్మదిన వేడుకలు



మడకశిర మేజర్ న్యూస్ : టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరిం చుకుని మంగళ వారం మాజీ ఎమ్మెల్సీ, నియోజ క వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో బాలాజీ నగర్ లో వుంటున్న పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకు న్నారు. తొలుత అచ్చం నాయుడు పేరును లిఖించిన జన్మదినం కేకును గుండు మల కట్ చేసి అందరి నోటికి అందించి వేడుకలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టరు శ్రీనివాస్ మూర్తి , పార్టీ గ్రామీణ, పట్టణ కన్వీనర్లు మనోహర్, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, భక్తర్, బేగార్లపల్లి రవీంద్ర, కల్లుమరి సర్పంచి నాగరాజు, పార్టీ వివిధ అనుబంద సంఘాల అధ్యక్షులు , శ్రేణు లు తదితరులు పాల్గోన్నారు.

# పొట్టిపాడు కుమ్మర నరేష్‌కు డాక్టరేట్ ప్రదానం



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జె.యన్.టి.యు అనంతపురం ఇంగ్లీష్ విభాగంలో పరిశోధన చేసిన కుమ్మర నరేష్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. యోగి వేమన యూనివర్శిటీలో ఎమ్.ఎ. ఇంగ్లీష్ పూర్తి చేసిన నరేష్ ప్రముఖ ఆంగ్ల రచయిత కె.వి. రఘుపతి రచనల్లోని ముఖ్యాంశాలు (సెలెక్ట్ పోయమ్స్ అఫ్ కె.వి. రఘుపతి ఎ తెమాటిక్ స్టడీ ) గురించి పరిశోధన చేశారు. బెంగళూరు, ప్రెసిడెన్సీ యూనివర్శిటీ ఇంగ్లీషు ఆచార్యులు జి. హంపమ్మ , జె.ఎన్.టి.యు. హుమానిటీస్ విభాగం ఆచార్యులు వి.బి. చిత్ర, తిరుపతి, పద్మావతి యూనివర్శిటీ ఇంగ్లీషు విభాగం ఆచార్యులు వై.ఎస్. శారద ఆధ్వర్యంలో జరిగిన మౌఖిక పరీక్షానంతరం (వివా) నరేష్ కు డాక్టరేట్ ప్రకటించారు. ఇలా కింద స్థాయినుంచి ఎన్నో కష్టాలను ఎదిరించి పిహెచ్. డి. సాధించిన డాక్టర్ కుమ్మర నరేష్ ఎందరికో ఆదర్శంగా నిలిచారు.

# సెకండరీ గ్రేడ్ టీచర్లను స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా ట్రైనింగ్ ఇచ్చి పంపాలనే ఆలోచన విరమించుకోవాలి..

**- మిగులు ఉపాధ్యాయులను ఏకోపాధ్యయ పాటశాలల్లో సర్దుబాటు చేయాలి..**

**- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ**



ఏటీపీ ఎన్‌టీఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో దాదాపు 50 వేలకు పైగా ఉపాధ్యాయులు అవసరంకాగా ఉన్న వాళ్ళని సర్ ప్లస్ గా చూపించి ఎస్జీటీలుగా నియామకం పొందిన ఉపాధ్యాయులను స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా ట్రైనింగ్ ఇచ్చి కన్వర్ట్ చేయాలనే ఆలోచన దుర్మార్గమని వెంటనే ఇలాంటి ఆలోచనలు విరమించుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్ రావు లు అన్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా అవసరమైన ఉపాధ్యాయులను నియమించుకోవాలి తప్ప ఉన్నవారిని పంపించాలని చూడటం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న ఒకటి ,రెండు తరగతుల బోధనకు కేవలం ఒక్క ఉపాధ్యాయుడి ని మాత్రమే ఉంచిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇలా దాదాపు రాష్ట్రంలో 9000 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని ,ఎవరైతే సర్ప్లస్ టీచర్స్ ఉన్నారో వారిని ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పంపి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అడుగులు వేయాలి కోరారు. ఉపాధ్యాయ పోస్టులను తగ్గించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను దూరం చేయవద్దని కోరారు.

# మొక్కలు నాటిన రామ్ చరణ్ ఫ్యాన్స్..

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అఖిల భారత చిరంజీవి యువత రవణంస్వామి నాయుడు రామ్ చరణ్ యువశక్తి పిలుపుమేరకు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనలతో రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు కె. ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం రుద్రంపేట బైపాస్ లో పి వి కె కాలేజ్ లో మొక్కలు నాటారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరి ఇంత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత చలపతి, రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా కార్యదర్శి అక్కిరాజు సాగర్, సీనియర్ చిరంజీవి ధనుంజయ రెడ్డి శేషాద్రి, రామ్ చరణ్ ఫ్యాన్స్ నగర ప్రధాని కార్యదర్శి చిరు కార్తికేయ జీవన్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న రామ్ చరణ్ అభిమానులు

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరిక



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు వైస్సా ర్సీపీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరారు. మండలంలోని కొండ కింద తండా రెడ్డిపల్లి నల్లమడ పంచాయతీలకు చెందిన 100 మంది మహిళలు యువత పార్టీలోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కార్యకర్తలకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపికి ఓటు వేసేలా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. నల్లమాడకు చెందిన రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలోనూ, వేళ్ళ మద్ది లో రమణమ్మ, సాయినాథ్, శ్రీరాములు, సాయి, రేవతి ,ఆదిలక్ష్మి, గౌతం, రమాదేవి, సాయికుమార్, ధనుంజయ, గంగాద్రి , నరసింహులు, రెడ్డిపల్లి, పంచా యతీలో నాగరాజు, శ్రీనివాసులు, మురుగేష్, బాలరాజు, వెంకటప్ప, శంకర తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయండి



తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 28న కదిరిలో నిర్వహిస్తున్న రోడ్ షో, ప్రజగళం బహిరంగ సభనువిజయవంతం చేయాలని తెలుగు దేశం మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళ వారం విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ మాట్లాడుతూ కదిరి నియోజవర్గ ఇన్చార్జి కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వ ర్యంలో మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులకు నాయకులకు, కార్యక ర్తలకు, అభిమానులకు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని కోరా రు. అనంతరం తెలుగు యువత అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మం డలంలోని తెలుగు యువత నాయకులు, యువకులు కార్మికు లు, కర్షకులు, మాజీ సర్పం చులు ఎంపీటీ సీలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు, జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కదిరిలో నిర్వహిస్తున్న రోడ్ షో, ప్రజాగలం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో మాజీ మండ ల కన్వీనర్ రాజారెడ్డి మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికా ర్జున, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, తెలుగు యువత మండలా ధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు అరటికా యలు రవి, మాజీ ఎంపిటిసి రమణ, మాధవరెడ్డి, ఈతోడు కిష్టప్ప, శ్రీధర్ రెడ్డి, మంజునాథ, వార్డు మెంబర్ దామోదర, ఎస్సీ సెల్ చిన్నప్ప ఎస్టీ సెల్ ఉత్తన్న నాయక్ శ్రీరాములు నాయక్, మైనార్టీ నాయకులు దస్తగిరి, జియావుల్ల, ఫకీర్ సాబ్, యువ నాయకులు తోట కిషోర్, మోటు, బేల్దారి కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తకి నివాళులర్పించిన అమిలినేని అల్లుడు ధర్మతేజ

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం మండలం దురద కుంట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త తక్కిలపాటి తిమ్మన్న అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి ఆమెలినేని సురేంద్ర అల్లుడు ధర్మతేజ గ్రామానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దురద కుంట పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొని మృతి చెందిన తిమ్మన్నకు నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

# అంజలి మరణంపై అనుమానాస్పద మృతి కేసు నమోదు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస : జిల్లా కేంద్రంలో గర్భిణి అంజని మృతి పై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి చర్యలలో భాగంగా ... ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేందుకు పోలీసుల చర్యలు తీసుకున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఐసిడిఎస్ అధికారులతో కలిసి విచారించిన ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప...మృతురాలి ముగ్గురు పిల్లలను ఐసిడిఎస్ కు అప్పగించారు. ఈనెల 23 వ తేదీన అంజలిని బేల్దారి పనుల కోసం ఉదయం 9 గంటలకు ఆటోలో తీసికెళ్లిన బాలు అనే బేల్దారి తిరిగి అదేరోజు రాత్రి 8 గంటలకు కొందరు అంజలిని స్థానిక షికారి కాలనీలో ఉన్న ఇంటి వద్ద వదలి వెళ్లినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ తర్వాత... అదే రోజు రాత్రి 11:30 గంటల సమయంలో అంజలి, ఆమె భర్త రాజు తీవ్రంగా గొడవ పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి అయింది. ఆ మరుసటి రోజు తెల్లవారుజా మున 5 గంటలకు ఆమె చనిపోయిందని... అదే రోజు సాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఆమె మృతదేహానికి అంత్యక్రియలులో భాగంగా ఖననం చేశారని కుటుంబ సభ్యులు సి.ఐ కు వివరించారు... అన్ని కోణాల్లో విచారించి చట్టపరంగా చర్యలు చేపట్టనున్నామని సి.ఐ తెలిపారు.

# పార్టీ విజయానికి కృషి చేయండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికలలో వైఎస్సార్సిపి ఎమ్మెల్యే , ఎంపి అభ్య ర్థులు విజయం కి ప్రతి ఒక్కరూ కృషి చేయా లని మండల జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి అన్నారు.మండల కేంద్రములోని వైఎ స్సార్సీపీ మండల కార్యాలయంలో కన్వీ నర్ బట్టి హైదర్వలి ఆధ్వర్యంలో గృహసా రథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నేతలు తో సమావేశం నిర్వ హించారు. జే.సి.యస్ కన్వీనర్ సమివుల్లా మాట్లాడుతూ పార్టీ విజయం కి ప్రతిఒ క్కరూ కృషి చేయా లని, ప్రభుత్వ పని తిరును వివరిస్తూ ముందుకు సాగాలని తెలిపారు. పాలఏకీల రాష్ట్ర డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజి చైర్మెన్ ఆనంద్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో మై స్కూల్ మై ప్రైడ్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశా ల అనంతపురం 7 బ్రాంచ్ లో ప్రిన్సిపల్ పర్వీన్ మేడం ఆధ్వర్యం లో “మై స్కూల్ మై ప్రైడ్ “అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో గెలుపొందిన వారికి బహుమతులను ఏ జీ ఎం సుబ్బారెడ్డి చేతులమీదుగా బహుకరిం చడం జరిగినది.విద్యార్థులకు ఏ జీ ఎం సుబ్బారెడ్డి,ప్రినిపల్ పర్వీన్ మేడం,డీన్ చంద్రమోహన్ అభినందనలు తెలియజేశారు.



## ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి బ్లడ్ బ్యాంకులో ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మెగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 50మంది దాకా రక్తదానం చేసినట్టు అభిమాన సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి రాష్ట్ర కార్యదర్శి బి గోపి, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షులు పాండు కుమార్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, సాయి ధరంతేజ్ రాష్ట్ర అధ్యక్షులు పవర్ శేఖర్, డిస్ లోకేష్, ఎస్ కృష్ణ, ఎం వెంకటేష్, పామయ్య, హరి, శివ, కాంత, రమణ, రాము, శశి, రమేష్, ప్రసాద్, శీన, అశోక్, పాపులర్ షూ పాండు, శివ, రాజు, వీరేష్, వంశి, సూరి, అనిల్, సునీల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### మండల వైఎస్సార్ సీపీ నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటింటికి విశ్వ అన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా మండల వైఎస్ఆర్సిపి నాయకులకు గ్రామ వైయస్సార్సీపి నాయకులు పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో పూజలు నిర్వహించి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల ఎంపీపీ పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు సింగల్ విండో, వైస్ ఎంపీపీలు పుష్పావతి ఎర్రగుడి నాయకులు అంగడి ఎర్రిసామి నరిగన్న ఆధ్వర్యంలో నిర్వహించబడినది. అనంతరం నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో చెప్పిన హామీలన్నీ 99% అమలు చేశాడని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని ఇంటిలో మంచి జరిగింటే జగనన్నకు మరల ఓటేసి సీఎంగా చేసుకుందామని అలాగే విశ్వేశ్వర రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మండల నాయకులు ఎర్రగుడి గ్రామంలో ఇంటింటికి తిరిగి వారికి అందిన సంక్షేమ పథకాలు వివరించి మరలా ఇలాంటి సంక్షేమ పథకాలు కావాలంటే జగన్ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ అనితమ్మ, వైస్ సర్పంచ్ వన్నూరు స్వామి, కన్వీనర్లు ఎర్రి స్వామి, నాయకులు రాజగోపాల్, కరుణాకర్, పూలు ప్రసాద్, బాబు రెడ్డి, గాజుల రాము, భీమన్న, గురుమూర్తి, ఎర్రగుడి వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ సర్పంచ్ పోతన్న, చంద్రశేఖర్, వన్నూరు స్వామి, వెంకటేష్, శ్రీనివాసులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి - బూత్ కన్వీనర్ మహేష్



కనేకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెదేపా బూత్ కన్వీనర్ మహేష్ అన్నారు. కనేకల్ మండల పరిధిలోని గంగలాపురం గ్రామంలో మంగళవారం శంఖారావం కార్యక్రమం నిర్వహించి ఇంటింటా ప్రచారం చేశారు. తెదేపా మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి తిరుగుతూ వివరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన బిసి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. అన్ని కులాలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసింది అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి మీ పిల్లల భవిష్యత్తుకు బాటవేలన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లిగప్ప, రామంజి, కుప్పన్న, రవి, జగన్నాథ్, రఘు, వెంకటేశు, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భద్రత... సామాజిక బాధ్యత



శెట్టూరు, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలం రాయలప్పదొడ్డి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలికల భద్రత సామాజిక బాధ్యత" అనే కార్యక్రమం ఆర్.డి.టి టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాల ద్వారా ప్రస్తుతం సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని లక్ష్మి ప్రసన్న విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు అందులో బాగంగా ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని అంతే కాకుండా ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం కోసం మధ్యలో ఎదురైయ్యే చిన్న చిన్న ఆకర్షణలను త్యాగం చేసినపుడే గొప్పవారు అవుతారని తెలియజేశారు. కళ్యాణదుర్గం ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ తొందర్లో వేసవి సెలవులు మొదలవుతాయి కాబట్టి ఆడబిడ్డలు అందరు జాగ్రత్త ఉండాలని బాల్య వివాహాలు జరిగేదానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలుపుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలుపుతూ ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహ ప్రయత్నాలు చేయడం ఉత్తమము అని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహం చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు ఇందుకు గాను రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి అని తెలియజేస్తూ ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112 లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ, రాజగోపాల్, ప్రేమానందం, వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కాశీంబి, రామంజినమ్మ, ఐసిడిఎస్ సమన్వయకర్త జ్ఞానేశ్వరి, మహిళా పోలీస్ రోజా మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం ఉమ్మడి అభ్యర్థి అమిలినేనికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

### ప్రతి పల్లెలోనూ స్వాగత నీరాజనాలు

### టిడిపి పార్టీ శ్రేణుల్లో ఉరకలేస్తున్న ఉత్సవం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేనికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లెలోనూ స్వాగత నీరాజనాలు పలుకుతున్నారు. అమిలినేని ప్రచార కార్యక్రమాల్లో ప్రతి గ్రామానికి వెళుతూ ఇంటింటా కార్యక్రమం రోడ్ షోలతో బిజీ బిజీగా ఉంటూ పార్టీ శ్రేణులో నూతన ఉత్తేజాన్ని నింపుతున్నారు. మంగళవారం శెటూరు మండల పరిధిలోని బసంపల్లి అడవి గొల్లపల్లి పలు గ్రామాలలో అమిలినేని ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అమలినేనికి అపూర్వ స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరిస్తూ ఆయనకు స్వాగతం పలుకుతున్నారు. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజంతో ప్రజల ఆధార అభిమానాలు చూస్తుంటే కళ్యాణదుర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తుందని చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా ప్రతి ఒక్కరిలో మనోధైర్యం నింపుతుందని నమ్మకాన్ని అమిలినేనికి ప్రజలు స్వాగతిస్తున్న చూపుతున్న ప్రేమాభిమానాలను బట్టి ఇట్టే తెలిసిపోతుందని పార్టీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో అమలినేని పర్యటిస్తూ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కళ్యాణ దుర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఈ నియోజకవర్గాన్ని పూర్తి దశలు అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలు తనమీద ఉంచుకున్న నమ్మకాన్ని కచ్చితంగా అమలు చేసి నిరూపించుకుంటానని మీ ఆదరాభిమానాలు చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉందని మనోధైర్యాన్ని కల్పిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దుర్గం మారుమూల గ్రామాల ప్రాంతాల్లో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని వాటిని బాగు చేసే బాధ్యత నేను తీసుకుంటానని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అంతే విధంగా మీ వంతుగా తెలుగుదేశం పార్టీని ఆదరించి రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రజా సంక్షేమం ప్రజా పాలన ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం బాగు పడుతుందని గట్టి నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు దుర్గం నియోజకవర్గాన్ని ప్రజాభివృద్ధికి అభివృద్ధి అంటే ఏంటో పరిచయం చేసి ప్రజలకు చూపిస్తానని అమిలినేని ఈ సందర్భంగా ప్రజలకు గట్టి సంకేతాలు ఇచ్చారు ఇంకా అమిలినేని మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతన్నలకు యువతకు మహిళా అభివృద్ధి కి అన్ని సామాజిక వర్గాలకు సమపాళ్లలో అభివృద్ధి దశలో నడిపిస్తామన్నారు తెలుగుదేశం పార్టీ ని గెలిపించి చంద్రబాబు నాయకత్వంలో పార్టీ పురోగతికి స్వాగతం పలకాలని ఈ సందర్భంగా అమిలినేని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ వీరాభిమానులు అమ్మిలినేనికి ఘనంగా స్వాగతం పలుకుతూ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ ప్రజలను ఉత్తేజపరుస్తూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

## వైసిపి నుండి తెదేపాలోకి చేరిన బిదురుకుంతం యువత



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండలం, బిదురుకొంతం గ్రామానికి చెందిన 15 మంది వైసిపి యువత టిడిపిలోకి చేరారు. మంగళవారం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరందరూ నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కూటమిదే విజయం అని వివిధ పార్టీలో నుంచి తెలుగుదేశం పార్టీలకు చేరుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత ఉద్యోగ అవకాశాలు రావాలంటే బాబు రావాల్సిందే అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే సామాజిక న్యాయం ప్రజలకు రక్షణ దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్.కె మల్లికార్జున, మోహన్, వన్నూరుస్వామి, మధు, చిన్న, వన్నూరుస్వామి, ఉపేంద్ర, వెంకటేశులు, రాజు, సందీప్, రాజు, సన్నప్పయ్య, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.